www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -101 గురువారం 10 జులై 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## 26/11 ముంబై దాడుల కేసు..
# తహావర్ రాణాకు కస్టడీ పొడిగింపు

- 26/11 ముంబై ఉగ్రదాడి కేసులో నిందితుడు తహావర్ రాణా
- ఆగస్టు 13 వరకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించిన ఢిల్లీ కోర్టు
- రాణాపై అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేసిన జాతీయ దర్యాప్తు సంస్థ
- దాడితో తనకు ఎలాంటి సంబంధం లేదని విచారణలో వెల్లడి




2లో

# ఢిల్లీకి చేరిన కుర్చీ పంచాయతీ..

- సీఎం సిద్ధూ, డిప్యూటీ సీఎం డీకే హస్తిన పర్యటన
- బెంగళూరులో ఎమ్మెల్యేలతో చర్చిస్తున్న పార్టీ ఇన్‌చార్జ్ సుర్జేవాలా
- నాయకత్వ మార్పుపై పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ
- కర్ణాటక సీఎం మార్పుపై మరోసారి ఊహాగానాలు





# చర్చకు రెడీ..!

## అసెంబ్లీ కాదంటే..మీ ఫామ్ హౌస్ లో

### నమ్మి ఓట్లేస్తే సీమకు నీళ్ల తరలిస్తారా
### నీటి వాటాలపైమీరేం చేశారో..మేమేం చేశామో తేలుద్దాం
### నిపుణులను కూడా పిలుద్దాం..వారి సమక్షంలో చర్చిద్దాం

హైదరాబాద్, **జూలై9 ప్రజావినికిడి:** తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే ..వారిని వంచించేలా కేసీఆర్ నీళ్ళు రాయలసీమకు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు కదా.. తెలంగాణలో ఆయనకట్టు- ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. నల్గొండకు కోతలు... రంగారెడ్డి కి నీళ్ళు ఇవ్వలేదన్నారు.. గోదావరి నీళ్లు రాయలసీమ తీసుకుపోతే తప్పులేదని అన్నారని చెప్పారు. పొద్దున్న క్లబ్.. రాత్రి ఐతే పబ్బుల్లో చర్చ చేయాలని చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.. కేసీఆర్.. మీ సుదీర్ఘ అనుభవం తీసుకుంటామని సీఎం పునరుద్ఘాటించారు. మీరు ఏ రోజు చెప్తే.. ఆ రోజు సభ పెడతామని.. స్పీకర్ అనుమతితో నిపుణులను పిలిచే వెసులు బాటు చేస్తామన్నారు. రాజకీయాల్లో ఎలా ఉన్నా.. నిపుణుల అభిప్రాయాలు కూడా సభ నుంచి ప్రజలకు తెలియాలన్నారు.. కేసీఆర్.. ఎప్పుడు అంటే అప్పుడు సభ పెడతామని పునరుద్ఘాటించారు. 9 ఏళ్లలో మీరు చేసిన నిర్ణయాలు.. ఏడాదిన్నర లో మేము చేసిన ప్రయత్నాలు సభలో చర్చ పెడదామన్నారు. మంచి వాతావరణంలో చర్చ చేద్దామని.. ఎవరి గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత తనదని సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్...మీరు రండి. నిపుణులను పిలుస్తాం. మిగతాది 2లో...


# ఈ నెల 17న ఒక్క రైలును కూడా కదలనివ్వం: కవిత



2లో.

42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించాలన్న కవిత
ఎన్డీయేలో బీసీ వ్యతిరేకత పాతుకుపోయిందని విమర్శ
స్థానిక ఎన్నికల్లో తెలంగాణ జాగృతి పోటీ చేయదని స్పష్టీకరణ

## 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు
# ఎన్ఎంసీ గ్రీన్ సిగల్
### 4,090 ఎంబీబీఎస్ సీట్లు యథాతథం
### రాష్ట్ర వైద్యారోగ్యశాఖకు ప్రశంసలు




హైదరాబాద్ **జూలై9 ప్రజావినికిడి:** రాష్ట్రంలోని 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) గ్రీన్ సిగల్ ఇచ్చింది. దీంతో రాష్ట్రంలో 4,090 ఎంబీబీఎస్ సీట్లు ఈ ఏడాది కూడా కొనసాగనున్నాయి. మెడికల్ కాలేజీల తనిఖీ సందర్భంగా బోధనా సిబ్బంది కొరతను గుర్తించిన ఎన్ఎంసీ ఫ్యాకల్టీ కొరతను అధిగమించేందుకు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ తీసుకుంటున్న చర్యలను ప్రశంసించింది. ఇటీవల ఫ్యాకల్టీ కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం టీచింగ్ ఫ్యాకల్టీకి పెద్ద సంఖ్యలో పదోన్నతులు కల్పించింది. మిగతాది 2లో...

# హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్ అరెస్టు

హైదరాబాద్ **జూలై9 ప్రజావినికిడి:** సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్), హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ)మధ్య జరిగిన వివాదం కొత్త మలుపు తిరిగింది. ఈ వివాదంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ రావుతో పాటు మరొకరిని సిఐడి అధికారులు బుధవారం అదుపులోకి తీ సుకున్నారు. మిగతాది 2లో...






# స్థానిక ఎన్నికలు.. బీసీ రిజర్వేషన్లు!

నేడు క్యాబినెట్ భేటీలో చర్చ ప్రధానంగా వీటిపైనే
గవర్నర్ ద్వారా ఆర్డినెన్స్, జీవో జారీకి అవకాశం!
బనకచర్ల, రాజీవ్ యువ వికాసంపైనా చర్చ

2లో.



# మంత్రుల తీరుపై సీఎం అసహనం..!

## బాగా పనిచేయకుంటే మాజీల జాబితాలో చేరుతారు
## కేబినేట్ భేటీలో ఘాటుగానే హెచ్చరికలు

అమరావతి, **జూలై9 ప్రజావినికిడి:** మరోమారు మంత్రులకు సిఎం చంద్రబాబు ఘాటుహెచ్చరికలు చేశారు. ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వ కార్యక్రమాల అమలను పరిశీలించాలన్నారు. లేకుంటే మాజీలు కాక తప్పదన్నరు. ఈ మేరకు కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ మంత్రులు.. ఇక రోజులు లెక్కపెట్టుకోండి అని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై సరిగ్గా స్పందించ కున్నా.. కార్యకర్త, నాయకులకు గౌరవం ఇవ్వకున్నా.. మీ ప్లేస్‌లో కొత్తవారు వస్తారని మంత్రులకు స్పష్టం చేశారు. ఇక నుంచి మీరు 1995 సీఎంను చూస్తారని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. మంత్రివర్గ సమావేశంలో 12 అంశాలపై చర్చించారు. మంత్రులు ఎవరూ సంతృప్తికరంగా పనిచేయడం లేదని కేబినెట్ భేటీ-లో సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళా ఎమ్మెల్యేను వైసీపీ నేతలు కించపరిస్తే.. వెంటెనే ఎందుకు స్పందించలేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. మిగతా 2లో...






# భారత్ బంద్ ప్రశాంతం

- 10ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో ఆందోళనలు
- బెంగాల్, కేరళ, ఒడిశా రాష్ట్రాల్లో ఎఫెక్ట్
- మూతపడిన పలు పరిశ్రమలు
- ప్రధాన రంగాలన్నీ ప్రభావితం
- కేంద్ర ప్రభుత్వం తీరుపై పెద్ద ఎత్తున నినాదాలు

**న్యూఢిల్లీ, జూలై9 ప్రజావినికిడి:** కొత్త కార్మిక చట్టాలు, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 10 ట్రేడ్ యూనియన్లు బుధవారం దేశవ్యాప్తంగా భారత్ బంద్కు పిలుపునిచ్చాయి. కార్మిక సంఘాల పిలుపు మేరకు ఉద్యోగులు, కార్మికులు నిరసనకు దిగారు. మిగతాది 2లో...

# భారత్ బంద్ ప్రశాంతం



**న్యూఢిల్లీ, జూలై9 ప్రజావినికిడి:** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, ఎన్ఎండీసీ లిమిటెడ్, ఖనిజ, ఉక్కు కంపెనీల ఉద్యోగి సంఘాలు, బ్యాంకులు, బీమా కంపెనీలతో సంబంధం ఉన్న సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగ సంఘాలు సమ్మెలో పాల్గొన్నాయి. యునైటెడ్ కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంస్థలు కూడా సమ్మెకు మద్దతు ఇచ్చాయి.

ఈ బంద్ లో దాదాపు 25 కోట్ల మంది సంఘటిత, అసంఘ టిత రంగ కార్మికులు పాల్గొన్నట్టు అంచనా ఉంది. బంద్ కారణంగా బ్యాంకులు, పోస్ట్, బీమా, రవాణా, పరిశ్రమ, బొగ్గు తవ్వకం నుంచి నిర్మాణం వంటి ప్రధాన రంగాలు ప్రభావితం అయ్యాయి. కార్మిక సంఘాల పిలుపు మేరకు శ్రేణులు రోడ్లపైకి వచ్చారు. భారత్ బంద్ ప్రభావం ఎక్కువగా పశ్చిమబెంగాల్, కేరళ, ఒడిశాలో ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. కేరళలోని కొట్టాయంలో వ్యాపారస్థులు బంద్కు మద్దతు ప్రకటించారు. దుకాణాలు, షాపింగ్ మాల్స్ మూసి ఉంచారు. పుదుచ్చేరిలోబంద్ ప్రభావ ఎక్కువ గానే ఉంది. ఆటోలు. బస్సులు రోడ్లపై రాలేదు. దుకాణాలను్న బంద్ చేసి వ్యాపార స్తులు బంద్కు మద్దతు తెలిపారు.

ఒడిశా రాజధాని భువనేశ్వర్లో సీఐటీయూ ఆధ్వర్యంలో రోడ్లను దిగ్బంధించారు. ఎర్ర జెండాలను చేతపట్టుకొన్న కార్య కర్తలు కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పెద్దపె ట్టున నినాదాలు చేశారు. మోదీ సర్కార్ కార్మికులకు వ్యతిరే కంగా ఆదానీ, అంబానీలకు మద్దతుగా పనిచేస్తోందని ఆరోపించారు. కనీస పెన్షన్ 9వేల రూపాయలు చేయాలన్న తమ డిమాండ్ను పట్టించుకోవటం లేదని మండిపడ్డారు. భారత్ బంద్కు పశ్చిమ బెంగాల్ ఆర్టీసీ బస్సు డ్రైవర్లు వినూత్నంగా సంఘీభావం ప్రకటించారు. సిలిగురిలో ఆర్టీసీ బస్సు డ్రైవర్లు హెల్మెట్లు ధరించి విధుల్లో పాల్గొన్నారు. . జాదవ్పుర్లో జాదవప్పుర్లలో రైలు రై రోకో నిర్వహించారు. ఎర్రజెండాలు పట్టుకొని రైలుట్రాక్పై బైఠాయించిన లెఫ్ట్ కార్యకర్తలు రైళ్ల రాకపోకలను అడ్డుకు న్నారు. మరికొందరు! కొందరు కార్యకర్తలు కొత్త కార్మికచట్టాలను వ్యతి రేకిస్తూ ప్రదర్శన నిర్వహించారు.

# తహావర్ రాణాకు కస్టడీ పొడిగింపు

**● 26/11 ముంబై ఉగ్రదాడి కేసులో నిందితుడు తహావర్ రాణా**

**న్యూఢిల్లీ, జూలై9 ప్రజావినికిడి:**
26/11 ముంబై ఉగ్రదాడి కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న తహావర్ రాణా జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు మరోసారి పొడిగించింది. బుధవారం ముగిసిన కస్టడీ గడువు నేపథ్యంలో రాణాను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కోర్టు ముందు హాజరుపరచగా, ఆగస్టు 13 వరకు కస్టడీని పొడిగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.

ఈ కేసుకు సంబంధించి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఇటీవల రాణాపై అనుబంధ ఛార్జిషీట్ను దాఖలు చేసింది. దర్యాప్తులో భాగంగా సహ నిందితుడు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీతో రాణా జరిపిన టెలిఫోన్ సంభాషణల రికార్డింగ్‌లతో సరిపోల్చేందుకు అధికారులు ఇప్పటికే రాణా గొంతు, చేతిరాత నమూనాలను సేకరించారు. దాడుల కోసం లక్ష్యాలను ఎంపిక చేసేందుకు హెడ్లీకి అవసరమైన మ్యాప్‌లు, సూచనలతో కూడిన చేతిరాత నోట్లను రాణానే అందించాడని ఎన్ఐఏ అనుమానిస్తోంది.

అయితే, ఎన్ఐఏ విచారణలో రాణా తనపై ఉన్న ఆరోపణలను పూర్తిగా ఖండించాడు. ముంబై దాడుల ప్రణాళికతో గానీ, వాటిని అమలు చేయడంతో గానీ తనకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నాడు. తన చిన్ననాటి స్నేహితుడైన హెడ్లీనే రెక్కీ, ప్రణాళిక మొత్తం చూసుకున్నాడని, ఈ దాడికి పూర్తి బాధ్యత అతడిదేనని రాణా తెలిపాడు. విచారణ సమయంలో తాను ముంబై, ఢిల్లీతో పాటు కేరళకు కూడా వెళ్లినట్లు అంగీకరించాడు. ఒక పరిచయస్తుడిని కలిసేందుకే కేరళ వెళ్లినట్లు చెప్పి, ఆ వ్యక్తి వివరాలను అధికారులకు అందించాడు.పాకిస్థాన్ సైన్యంలో వైద్యుడిగా పనిచేసిన రాణాను, ఈ కేసులో విచారణ నిమిత్తం అమెరికా నుంచి భారత్‌కు తీసుకొచ్చిన విషయం తెలిసిందే.

# ఢిల్లీకి చేరిన కుర్చీ పంచాయతీ..

**● సీఎం సిద్ధూ, డిప్యూటీ సీఎం డీకే హస్తిన పర్యటన**

**న్యూఢిల్లీ, జూలై9 ప్రజావినికిడి:**



కర్ణాటకలో ముఖ్యమంత్రి పదవి మార్పుపై జరుగుతున్న ప్రచారం ఇప్పుడు ఢిల్లీకి చేరింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇద్దరూ ఒకేసారి హస్తినలో పర్యటిస్తుండటంతో రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు ఊపందుకున్నాయి. కొందరు ఎమ్మెల్యేలు నాయకత్వ మార్పును కోరుతున్నారనే వార్తల నేపథ్యంలో, ఇద్దరు కీలక నేతలు కాంగ్రెస్ అధిష్టానంతో సమావేశం కానున్నారనే ప్రచారం ఈ ఊహాగానాలకు ఊతమిస్తోంది.అయితే, ఈ పర్యటన పూర్తిగా రాష్ట్ర అభివృద్ధి పనులకు సంబంధించిందేనని అటు సిద్ధరామయ్య, ఇటు డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన డీకే శివకుమార్, తాను రాష్ట్ర నీటిపారుదల ప్రాజెక్టులకు నిధుల గురించి చర్చించేందుకు వచ్చానని తెలిపారు. మంత్రివర్గంలో ఎలాంటి మార్పులు ఉండబోవని ఆయన తేల్చిచెప్పారు. "సీఎం సిద్ధరామయ్య రక్షణ మంత్రితో సమావేశం కోసం వచ్చారు. మా పర్యటనలన్నీ అభివృద్ధి కోసమే" అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోరానని, ఆయన పాట్నా పర్యటన నుంచి తిరిగి రాగానే కలుస్తానని డీకే వివరించారు.మరోవైపు, పార్టీ కర్ణాటక ఇన్‌చార్జ్ రణ్‌దీప్ సుర్జేవాలా బెంగళూరులో ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు. దీనిపై డీకే స్పందిస్తూ, జిల్లా స్థాయిలో పార్టీని పునర్‌వ్యవస్థీకరించాలని అధిష్టానం కోరుతోందని, దానిపైనే సుర్జేవాలా కసరత్తు చేస్తున్నారని చెప్పారు. 2023లో కాంగ్రెస్ ఘన విజయం సాధించినప్పటి నుంచి సీఎం పదవిపై చర్చ కొనసాగుతూనే ఉంది. అప్పట్లో కుదిరిందని చెబుతున్న ఒప్పందం ప్రకారమే మార్పు జరగనుందనే వాదనలు వినిపిస్తున్నా, కాంగ్రెస్ దీనిపై అధికారికంగా స్పందించలేదు. నేతలు అభివృద్ధి పనులని చెబుతున్నప్పటికీ, ఒకేసారి ఇద్దరూ ఢిల్లీలో ఉండటం కర్ణాటక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# మంత్రుల తీరుపై సిఎం అసహనం..!

**(మొదటి పేజీ తరువాయి)**
జరుగుతున్న పరిణామాలపై ప్రతి మంత్రీ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గతంలో కాంగ్రెస్ పార్టీతో రాజకీయాలు చేస్తే కేవలం సబ్జెక్టు మాత్రమే ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం దుష్ప్రచారం ఎక్కువైందని, మహిళలపై అసభ్య పదజాలం మాట్లాడుతున్నారని మంత్రులకు సీఎం వివరించారు. ఏడాది వ్యవధిలో నిత్యావసరాల ధరలు గణనీయంగా తగ్గించాం అని సీఎం చంద్రబాబు చెప్పారు. నిత్యావసర ధరలు తగ్గించి ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో మంత్రివర్గ ఉపసంఘం బాగా కృషి చేసిందని ప్రశంసించారు. చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యారన్నారు. ఏపీలో ఏ నిత్యావసర వస్తువు ధర ఎంత మేర తగ్గిందో కేబినెట్‌లో సీఎం చంద్రబాబు స్వయంగా చదివి వినిపించారు. ఇండోసోల్‌కి భూములు వద్దని రైతులను రెచ్చగొట్టించిందే వైఎస్ జగన్ అని, అదే జగన్ పరిశ్రమలు తరలిపోతున్నాయ్ అంటూ తన మీడియాలో తప్పుడు రాతలు రాయిస్తున్నాడని మండిపడ్డారు. వైసీపీ కుట్రలను

# చర్చకు రెడీ..!

**(మొదటి పేజీ తరువాయి)**
మా డాక్యుమెంట్ సభలో పెడతాం. మీరు సూచన చేయండి.. అవసరం అనుకుంటే మార్చుకుంటాం. కేసీఆర్.. ప్రతిపక్ష నాయకుడు. ఆయన ఆరోగ్యం బాగుండాలి అని నేను కోరుకుంటున్న. ఆయన కొడుకు మాత్రం నేనున్న అంటారు. మీ కుటుంబ సభ్యుల లొల్లి ఉంటే కుల పెద్దల్లో.. ఇంటి పెద్దల్లో కూర్చొని మాట్లాడుకోండి. ఎర్రవల్లి ఫామ్ హౌస్ కి మా మంత్రులను పంపిస్తా. కేసీఆర్ ఆరోగ్యం సహకరించక పోతే కుర్చీలో కూర్చోండి. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాక్ అసెంబ్లీ పెడదాం. మంత్రులు వద్దు అంటే... నేనే వస్తా. క్లబ్బులు.. పబ్బులకు మేము దూరం. చదువుకునే రోజుల నుండి మేము దూరం. గంజాయి బ్యాచు లను అణచివేతకు మెమో వ్యవస్థ ఏర్పాటు చేశాం. ఐతే అసెంబ్లీ.. లేదంటే మండలి... కాదు కూడదు అంటే ఎర్రవెల్లి ఫార్మ్ హౌస్ కి వస్తా. కానీ పబ్బులకు రాను. ఎవరు పెరిగిన వాతావరణం... వాళ్ళను అటు- ఆలోచించేలా చేస్తుంది. మేము ఊర్లో పెరిగినం. హరీష్ రావు.. శ్రీధర్ బాబుకి ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. ప్రజా భవన్...ప్రజలది. మేము వ్యక్తిగత ప్రయోజనాల కోసం

వాడటం లేదు. పాత పది జిల్లాలలో ప్రజలకు వివరించేలా సమావేశాలు పెట్టండి. కడియం శ్రీహరి.. కేకే.. కోదండరాం లాంటి వాళ్ళు చర్చ చేయండి. ఏపీ సీఎం వరద జలాల తీసుకు పోతాం అంటున్నారు. మా నల్గొండ కు..రంగారెడ్డి కి వరద జలాల మేము తీసుకుపోతే మీకు ఏం నష్టం. వరద జలాల లెక్క తేల్చి వాడుకుందాం. మేము వాడుకున్నాకా వరద ఉందా..బురద ఉందా అని తెలుస్తుంది. కాళేశ్వరం కూలింది కాబట్టి మీకు వరద కనిపిస్తుంది. మీకు ఇన్ఫ్లుయెన్స్ ఉంది కదా అని మోదీ దగ్గరికి పోతా అంటే ఎలా? డైరెక్ట్ సుప్రీం కోర్టు కేసులు తీసుకోదు. మేము మా బాధ చెప్పుకుంటున్నాం. ఏది కాదన్నప్పుడు మా వ్యూహం మాకు ఉంటదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్ అరెస్టు

**(మొదటి పేజీ తరువాయి)**
హైదరాబాద్‌లో నిర్వహించిన ఐపిఎల్ మ్యాచుల సందర్భంగా ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సిఏ మధ్య టికెట్ల విక్రయంలో వి వాదం నెలకొన్న విషయం తెలిసిందే. మ్యాచ్ సందర్భంగా తమ కు టికెట్స్ కేటాయించలేదని సన్ రైజర్స్ టికెట్ కౌంటర్‌కు హెచ్‌సిఏ తాళం వేసింది. దీనిని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్రంగా పరిగణించింది.

తాము హైదరాబాద్‌లో నిర్వహించే మ్యాచ్‌లను రద్దు చేసుకుంటామని ప్రకటించింది. దీంతో ఈ ఘటనపై విజిలెన్స్ ఎంక్వయిరీకి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ యజమాన్యాన్ని హె చ్‌సిఏ అధ్యక్షుడు ఇబ్బందులకు గురిచేసినట్లు దర్యాప్తు లో నిర్ధారణ అయినట్టు తెలిసింది. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం పది శాతం టికెట్లను మాత్రమే హెచ్‌సిఎకు ఉచితంగా కేటాయించింది. దీనికి అదనంగా మరో 10 శాతం టికెట్లు కావాలని హెచ్‌సిఏ డిమాండ్ చేయగా అధికారికంగా హెచ్‌సిఏ ద్వారా కోరితే టికెట్లు ఇచ్చేందుకు ఎస్ఆర్‌హెచ్ అంగీకరించింది. అయితే అనధికారికంగా తనకు వ్యక్తిగతంగా పది శాతం టికెట్లు కావాలని జగన్మోహన్ డిమాండ్ చేసినట్టు దర్యాప్తులో తేలినట్టు సమాచారం. మొత్తంగా 30 శాతం టిక్కెట్లు కావాలని సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను హెచ్‌సిఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు బెదిరించినట్లు తేలింది.

దీంతో మ్యాచ్‌ల సందర్భంగా జగన్మోహన్‌రావు తమను ఇబ్బందులకు గురిచేశారని సన్ రైజర్స్ ఆరోపించింది. మ్యాచ్ సందర్భంగా విఐపి గ్యాలరీలకు హెచ్‌సిఏ తాళాలు వేసి ఇబ్బందులకు గురి చేసిన విషయం కూడా వాస్తవమేనని విజిలెన్స్ విచారణలో తేలింది. దీంతో హెచ్‌సిఏపై చర్యలకు విజిలెన్స్ సిఫారసు చేసింది. హైదరాబాద్ లో రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంను ఐపీఎల్ మ్యాచ్ నిర్వహించడానికి హెచ్‌సిఏకు ఒక్కో మ్యాచ్‌కు రూ. కోటి చెల్లించినప్పటికీ తమను ఇబ్బందులకు గురి చేయడం పట్ల జగన్మోహన్‌రావు పై సన్ రైజర్స్ ఫిర్యాదు చేయడం, దీనిపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించడం, అది తన దర్యాప్తు పూర్తి చేసి సిఐడికి అప్పగించడంతోవారి దర్యాప్తు ఆధారంగా సిఐడి అధికారులు జగన్మోహన్‌రావుతో పాటు మరొకరిపై కేసు నమోదు చేసిఅరెస్టు చేసినట్టు పేర్కొన్నారు. ఇదే వివాదం కాకుండా హెచ్‌సిఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావు పలు వివాదాల్లో ఇరుక్కున్నారు. ఈయన ఎన్నికపై కూడా కోర్టులో పిటిషన్లు దాఖలు అయిన విషయం తెలిసిందే.

# స్థానిక ఎన్నికలు.. బీసీ రిజర్వేషన్లు!

నేడు క్యాబినెట్ భేటీలో చర్చ
ప్రధానంగా వీటిపైనే
గవర్నర్ ద్వారా ఆర్డినెన్స్, జీవో జారీకి అవకాశం!
బనకచర్ల, రాజీవ్ యువ వికాసంపైనా చర్చ

హైదరాబాద్, **జూలై9 ప్రజావినికిడి:**
రాష్ట్ర మంత్రివర్గం గురువారం భేటీకానుంది. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో పలు అం శాలను క్యాబినెట్ చర్చించనుంది. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చించనున్నారు. హైకోర్టు ఇచ్చిన గడువు మేరకు వారం రోజుల్లో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేయాల్సి ఉంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం అన్ని వర్గాల రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. అయితే బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఇటీవలే అసెంబ్లీలో బిల్లును ఆమోదించి, కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ఇది కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో బీసీ రిజర్వేషన్లను ఎలా అమలు చేయాలన్న అంశంపై సర్కారు మల్లగుల్లాలు పడుతోంది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో గవర్నర్ ద్వారా ఆర్డినెన్స్‌ను జారీ చేయించి, జీవోను తీసుకురావాలని యోచిస్తోంది. దీనిపై క్యాబినెట్‌లో చర్చించి, ఒక నిర్ణయానికి రానున్నారు. వివాదాస్పదమైన బనకచర్ల ప్రాజెక్టుపైనా క్యాబినెట్‌లో చర్చించనున్నారు. నికరజలాలు కాకుం డా సముద్రంలో వృథాగా కలిసే వరద నీటిని తెలుగురాష్ట్రాలు వినియోగించుకుందామం టూ ఏపీ సీఎం చంద్రబాబు సూచిస్తున్నారు. అయితే గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటాయని రాష్ట్ర ప్రభుత్వం వాదిస్తోంది. ఈ నేపథ్యంలో బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవడంపై క్యాబినెట్‌లో చర్చించనున్నారు. రాజీవ్‌యువ వికాసం పథకంపైనా చర్చ జరిగే అవకాశముంది. దీని కింద నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరించినా లబ్ధిదారులను ఖరారు చేయలేదు. వైద్య కళాశాలలకు మౌలిక సదుపాయాల కల్పన అంశం కూడా చర్చకు రానుంది.

గత క్యాబినెట్ సమావేశాల్లో చర్చకు వచ్చి న అంశాలను కూడా గురువారం జరగనున్న సమావేశంలో చర్చించనున్నారు. తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు తీరును సమీక్షించనున్నారు. ఈ మేరకు క్యాబినెట్ సమావేశాల్లో తీసుకుంటున్న నిర్ణయాలను ఎప్పటికప్పుడు సమీక్ష చేసి వాటి అమలును పర్యవేక్షించాల ని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ఇప్పటి వరకు మంత్రి మండలి తీసుకున్న సుమారు 300లకుపైగా నిర్ణయాలను ఆయా శాఖల వారీగా ఎంత మేర అమలు చేశారనే దానిపై బుధవారం ప్రభుత్వం నివేదిక తెప్పించుకున్నట్లు తెలిసింది. సచివాలయం, మంత్రివర్గస్థాయిలో నిర్ణయాలు, ఆదేశాలు 90శాతంపైగా అమలైనా.. జిల్లా స్థాయి లో అమలు ఆశించిన పురోగతి కనిపించడం లేదని ఉన్నతాధికారులు గుర్తించారు. ఈ వివరాలపై నేటి క్యాబినెట్ సమావేశంలో ప్రత్యేకం గా చర్చించే అవకాశమున్నట్లు సమాచారం.

# 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ఎన్‌ఎంసీ గ్రీన్ సిగల్

**(మొదటి పేజీ తరువాయి)**
44 మంది సీనియర్ ప్రొఫెసర్లకు, అడిషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లుగా ప్రమోషన్లు ఇస్తూ వారందరికీ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రిన్సిపాల్స్‌గా, టీచింగ్ హాస్పిటళ్లకు సూపరింటెండెంట్లుగా నియమించింది. అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న 278 మందికి ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించింది. ఈ ప్రమోషన్లతో అన్ని కాలేజీల్లో ప్రొఫెసర్ల కొరత, డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీల సమస్య తీరనున్నది.

అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న సుమారు 231 మందికి అసోసియేట్ ప్రొఫెసర్లుగా ప్రమోషన్లు ఇచ్చేందుకు ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్, అడిషనల్ డీఎంఈ వంటి పోస్టులను నేరుగా రిక్రూట్ చేసుకునే అవకాశం లేకపోవడంతో ప్రమోషన్ల ద్వారా ఈ పోస్టులను భర్తీ చేస్తున్న సంగతి తెలిసిందే. 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను నేరుగా భర్తీ చేసేందుకు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇవిగాక సుమారు మరో 714 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ అంశాలన్నీ మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఎన్‌ఎంసీకి వివరించారు. దీనికి ఎన్‌ఎంసీ సంతృప్తి వ్యక్తం చేసింది. కొన్ని టీచింగ్ హాస్పిటళ్లలో బెడ్ల సంఖ్య తక్కువగా ఉందని ఎన్‌ఎంసీ గుర్తించగా, 21 టీచింగ్ హాస్పిటల్స్‌లో కలిపి సుమారు 6 వేలకుపైగా బెడ్లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్టు అధికారులు తెలిపారు. ప్రతి కాలేజీ పర్యవేక్షణకు మెడికల్ కాలేజీ మానిటరింగ్ కమిటీ(ఎంసీఎంసీ)లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలు అన్ని కాలేజీల్లో పర్యటించి, కాలేజీల అభివద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. రాష్ట్రంలో 2022 నుంచి 2024 మధ్యలో ఒకేసారి 25 కాలేజీలు ఏర్పాటైన తీరును అధికారులు ఎన్‌ఎంసీకి వివరించారు. అన్ని కాలేజీలు, వాటి అనుబంధ టీచింగ్ హాస్పిటళ్లకు భవనాలను నిర్మిస్తున్న విషయాన్ని తెలియజేశారు. భవన నిర్మాణ పనుల పురోగతిని ఎన్‌ఎంసీ పరిశీలించింది. అన్ని పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసుకుని.. విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించింది. 4 నెలల్లో పూర్తిస్థాయిలో అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలని ఎన్‌ఎంసీ సూచించింది. ఈ మేరకు అన్ని కాలేజీలకూ పర్మిషన్లను యథావిధిగా కొనసాగిస్తున్నట్టు స్పష్టం చేసింది.

త్వరలో నీట్ రాష్ట్ర ర్యాంకులు

ఎన్‌ఎంసీ గ్రీన్ సిగల్ నేపథ్యంలో ఎంబీబీఎస్ కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభించేందుకు కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ సిద్ధమవుతోందని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి త్వరలోనే నీట్ స్టేట్ ర్యాంకులను విడుదల చేయనున్నారు. ఆ తర్వాత, మెడికల్ కౌన్సిలింగ్ కమిటీ షెడ్యూల్ ప్రకారం కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభించనున్నారు.

# ఈ నెల 17న ఒక్క రైలును కూడా కదలనివ్వం: కవిత

**42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించాలన్న కవిత**
**ఎన్డీయేలో బీసీ వ్యతిరేకత పాతుకుపోయిందని విమర్శ**
**స్థానిక ఎన్నికల్లో తెలంగాణ జాగృతి పోటీ చేయదని స్పష్టీకరణ**



హైదరాబాద్, **జూలై9 ప్రజావినికిడి:**
బీసీ రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వంతో ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న తలపెట్టిన 'రైల్ రోకో'ను విజయవంతం చేస్తామన్నారు. ఆ రోజు డెక్కన్ నుంచి ఢిల్లీ వైపు ఒక్క రైలును కూడా కదలనివ్వబోమని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిలో బీసీ వ్యతిరేకత పాతుకుపోయిందని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. తాను ఓబీసీ అని చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, ఇప్పుడు బీసీ వర్గాలకు న్యాయం చేసే గొప్ప అవకాశం వచ్చిందని కవిత అన్నారు. తెలంగాణ పంపిన బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించేలా ఆయన చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 243(డి) ప్రకారం, పెంచిన రిజర్వేషన్లను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి అధికారం ఉందని, కేవలం ఒక జీవో జారీ చేస్తే సరిపోతుందని ఆమె గుర్తుచేశారు. ఇదే క్రమంలో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ జాగృతి పోటీ చేయబోదని, బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని కవిత స్పష్టం చేశారు.

# ఒక నిరుపేద రోగికి పైసా ఖర్చు లేకుండా
# మరో అరుదైన అయోటిక్ శస్త్ర చికిత్స..

**ప్రజావినికిడి,( మహబూబాబాద్):**
ఒక నిరుపేద రోగికి 10 పైసలు లేకుండ 10 గంటలు శ్రమించి 10 లక్షల ఆపరేషన్ ఉచితంగా..
రాజీవ్ రహదారి ప్రక్కన గల లక్ష్మక్కపల్లి వంటిమామిడిలో గల 1350 పడకల ఆర్.వి.యంహాస్పిటల్లో 16-6-2025రోజు ఆర్.వి.యం హాస్పిటల్లో మరో అరుదైన అయోటిక్ శస్త్రచికిత్స (ఆపరేషన్) వివరాల్లోకి వెళితే
బోనగిరి యాకయ్య 52 గ్రామం :- పోగులపల్లి, మ : కొత్తగూడ జిల్లా :- మహబూబాబాద్ కాగా ఇతను చాలా సంవత్సరాల నుండి చిన్నప్రేగు,కిడ్నీలు , మరియు రెండు కాళ్లకు గుండె నుండి వచ్చే రక్త నాళం మూసుకొని పోవడంతో మహానగరంలో అనేక హాస్పిటల్స్ తిరిగి - %ు%- తిరిగి అతని కుటుంబ సభ్యులు ఆ నోటా - ఈ నోటా ఆర్.వి.యం హాస్పిటల్లో అధునాతనమైన వైద్యం కోసం తెలుసుకొని హాస్పిటల్ కు రాగ అతనికి ఆర్.వి.యం వైద్యులు కార్డియో తోరసిక్ సర్జన్ డా.భాధ్వాజ్ డా. విశ్వనాథ్, డా.లక్ష్మి డా.విజయ్ మోహన్ . సర్జికల్ గ్యాస్ట్రో డా.ఎన్.కిషార్ దీనికి సంబంధించిన అన్నిరకముల



పరీక్షలు ఉచితంగా చేసి ఆతని కిరీనల్ ఆర్టరీ ఎండార్టెరెక్టమీ
జుక్స్టా రీనల్ ఆర్టో బైఫెమోరల్ బైపాస్ గ్రాఫ్టింగ్ మరియు సుపీరియర్ మెసెంటెరిక్ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్టింగ్ఈ ఆపరేషన్10 గంటల శ్రమించి డాక్టర్లు ఆపరేషన్ విజయవంతం చైయడం జరిగింది రోగి కుటుంబ సభ్యులు వారి వారి మిత్రులు గ్రామ పెద్దలు శ్రేయోభిలాషులు పెద్దలు పెద్ద ఎత్తున హాస్పిటల్ కు వచ్చి హాస్పిటల్ ను పొగడ్తలు ముంచేశారు.
ఈశస్త్ర చికిత్సలో ప్రముఖ అపారమయిన అనుభవజ్ఞులైనటువంటి వైద్య నిపుణులు పాల్గొన్నారని ఒక ప్రకటనలో ఆర్.వి యం హాస్పిటల్ డైరెక్టర్ డా.గోపికృష్ణ సీఈవో దేవరకొండ శ్రీనివాసరావు గారు తెలపడం జరిగింది.

## సినీ నటుడు సుమన్ ని మర్యాదపూర్వకంగా
## కలిసిన గుబ్బల లక్ష్మీనారాయణ..

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** హైదరాబాద్‌లో ప్రముఖ సీనియర్ సినీ నటుడు సుమన్ ని శెట్టిబలిజ సంఘం రాష్ట్ర నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి,తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల బీసీ జాబితా నుండి తొలగించబడిన 27 కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గుబ్బల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ,ఈ నిర్ణయం వలన వేలాది మంది విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారు.వారు తమ హక్కుల కోసం పోరాడుతున్నారు. శెట్టిబలిజతో సహా 27 కులాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. అని అన్నారు.ఈ సమస్యను వివరంగా విన్న సుమన్ సానుకూలంగా స్పందించారు.”బీసీ రిజర్వేషన్ విషయమై పూర్తిగా వివరాలు సేకరించుకొని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఈ అంశంపై మాట్లాడతాను అంటూ హామీ ఇచ్చారు.శెట్టిబలిజ సంఘం తరపున సుమన్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ప్రజల సమస్యలను అర్థం చేసుకుని స్పందించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



## షాద్ నగర్ పట్టణంలో ఘనంగా ఆషాడ మాస గోరింటాకు వేడుకలు నిర్వహించిన మహిళలు..



ప్రజా వినికిడి,(షాద్ నగర్):రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మునిసిపల్ పరిధిలోని మల్లికార్జున కాలనీ మహిళలు ఆషాఢ మాసం సందర్భంగా అందరూ కలిసి పతంజలి యోగా కేంద్రంలో గోరింటాకు ఉత్సవాలను నిర్వహించారు. ఉదయం నుండి మహిళలు పిల్లలు ఉత్సాహంగా చేతులకు గోరింటాకు అలంకరణ చేసుకుంటూ రోజంతా గడిపారు.. మధ్యాహ్నం వంటలు వండుకుని సహపంక్తి భోజనాలు చేశారు. గోరింటాకు అనేది మహిళల అలంకారంలో ఒక ముఖ్యమైన భాగం. దీని ఎక్కువగా పెళ్లిళ్ల లేదా పండుగల సందర్భంగా పెట్టుకుంటారు. అతి ముఖ్యంగా ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం ఒక సంప్రదాయం.ఈ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీ మాత్రమే కాదు దీని వెనుక అనేక ఆధ్యాత్మిక,శాస్త్రీయ కారణాలు ఉన్నాయని చాలా మందికి తెలియదు.సాధారణంగా ఈ సీజన్‌లో దగ్గు,జ్వరం, జలుబు వంటి అనారోగ్యసమస్యలు తలెత్తుతాయి. గోరింటాకు పెట్టుకోవడం ఒక అలంకారం మాత్రమే కాదు ఇది ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. గోరింటాకులో శరీరాని చల్లబరిచే గుణాలు అధికంగా ఉంటాయి. దీని పెట్టుకోవడం వల్ల శరీరంలో ఉండే వేడి తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. గోరింటాకు ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతుంది.ఆరోగ్య నిపుణుల ప్రకారం మహిళలు గోరింటాకు పెట్టుకోవడం వల్ల రక్త ప్రసరణ మెరుగుతుందని చెబుతున్నారు.గోరింటాకులో బోలెడు ఔషధ గుణాలు దాగి ఉన్నాయి.ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే చర్మ సమస్యలను తగ్గించడంలో, ఫంగల్ ఇన్ఫెక్షన్‌లను తొలగించడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా గోరింటాకు పిరియడ్స్ సమయంలో వచ్చే సమస్యలను గర్భాశయ దోషాలను తగ్గించడంలో గోరింటాకు సహాయ పడుతుందని కొందరు భావిస్తారు.అందుకె ఆషాఢ మాసంలో మహిళలు ఈ సాంప్రదాయాన్ని పాటించడం పరిపాటిగ మారింది.

# ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థ
# “అఖిల భారతీయ విద్యార్థి పరిషత్”..

ఏబీవీపీ తెలంగాణ ప్రాంత సహ సంఘటన మంత్రి విష్ణు
షాద్ నగర్ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవం
షాద్నగర్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ..







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
విద్యార్థులలో జాతీయ భావాన్ని పెంపొదింస్తుందని ఎబివిపి 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణంలోని నగర కార్యదర్శి నవీన్ నాయక్ ఆధ్వర్యంలో విశ్వ భారతి కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిధి గా ప్రాంత సహ సంఘటన మంత్రి విష్ణు,నగర అధ్యక్షులు మధు సార్ తదితరులు పాల్గొని జెండా ఆవిష్కరిచి భరతమాత ఫోటోకి పూలమాలలు వేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ,దేశం కోసం, ధర్మం కోసం పనిచేసే ఏకైక విద్యార్థి సంస్థ ఏబీవీపీ అని అన్నారు.
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు ఏబీవీపీ భారత దేశంలో భారతీయత కలిసి జాతీయ భావజాలం కలిగిన అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఏబీవీపీ గుర్తింపు తెచ్చుకుందని,ఈ సంస్థ 1948లో స్థాపించబడినా అధికారికంగా దీనిని 1949, జూలై 9న ప్రారంభమైందని అన్నారు.అప్పటి నుంచి ప్రతి యేటా జూలై 9న అఖిల భారత విద్యార్థి పరిషత్ తమ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటోందని,నేడు 77వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటోందని అన్నారు.ఏబీవీపీ ముఖ్యంగా భారతీయతను సూచిస్తోందని, అంతేకాదు ఈ విద్యార్థి పరిషత్..భారతీయ సంస్కృతి , సాంప్రదాయలకు విలువకు పెద్ద పీఠ వేయడంలో ముందు వరసలో ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమం లో సందీప్,వంశీ నవీన్,రాకేష్,అభి,సాయి,యశ్వంత్ పవన్,రామ్,చరణ్, నందా,కోమల్ అమరేందర్ రెడ్డి,రాకేష్ విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమయం ఇవ్వండి
## లేదా సచివాలయంలో బైఠాయిస్తాం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు ఆప్ బహిరంగ లేఖ 6..**

**ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ..**

**ప్రజా వినికిడి, (ముషీరాబాద్) :**
రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కలవడానికి ఆప్ ప్రతినిధి బృందానికి సమయం ఇవ్వాలని లేదా సచివాలయంలో బైఠాయిస్తామని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు. ఈ మేరకు అయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు బహిరంగ లేఖ రాసారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని లాగా రాష్ట్ర విద్యారంగ సమస్యలు అలాగే ఉన్నాయని, విద్య కమిషన్ సిఫార్సులను అమలు చేయకుండా జాప్యం చేయడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రవేట్ స్కూల్ ల ఫీజుల దోపిడీ అంతులేకుండా జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టో ప్రకారం విద్యారంగానికి రెట్టింపు నిధులను ఎందుకు కేటాయించడంలేదని అయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి ఆప్ ప్రతినిధి కలవడానికి సమయం ఇవ్వాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళలను తీవ్రతరం చేస్తామని డాక్టర్ దిడ్డి సుధాకర్ హెచ్చరించారు.ం



## కార్మికులను రెచ్చగొట్టే విధంగా
# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ కార్మిక,వ్యతిరేక విధానాలు..

**సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు..**



**ప్రజా వినికిడి,(షాద్ నగర్):** కేంద్రంలో దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా ఆశ,అంగన్వాడి, మధ్యాహ్నం భోజనం మున్సిపల్. 2%అు% ఏఎన్ఎం %ా% గ్రామపంచాయతీ ఇతర కార్మికులతో ఫరూఖ్ నగర్ బ్లాక్ ఆఫీస్ కార్యాలయం నుంచి ర్యాలీ కాలేజీ రోడ్డు మీదుగా అంబేద్కర్ ముఖ్య కూడలి లో రాస్తారోకో నిర్వహించారు.. కార్మికుల హక్కుల జోలికొస్తే ఖబర్దార్ మోడీ నాలుగు లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలని నినాదాలతో కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. కార్మికుల హక్కుల జోలికొస్తే ఖబర్దార్ మోడీ అని కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని %జ×ుఖ% జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు అన్నారు. బుధవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను దేశవ్యాప్త సమ్మెను సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం యు టీ ఎఫ్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు అంగన్వాడి మధ్యాహ్న భోజన కార్మికులు మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికులు కార్మికులతో ర్యాలీ నిర్వహించి.. బస్టాండు ఆవరణలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మరియు ఇతర ప్రజాసంఘాల నాయకులు రాజు శ్రీను నాయక్ నర్సింలు గౌడ్ సాయిబాబు ఈశ్వర్ జయమ్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు అన్నారు.. ప్రజల కష్టార్జితంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్ప చెప్పవద్దని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. కార్మికులకు 10 గంటలు పని చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నంబర్ 282 జారీ చేయడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు.. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని ఆయన అన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడుకునేందుకు పోరాటాలు నిర్వహించాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని చాలీచాలని జీతాలతో కార్మికులు జీవనోపాధి కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. కార్పొరేట్ ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని చూస్తున్నారని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబెట్టారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని అదేవిధంగా జర్నలిస్టుల సమస్యలను ఉపాధ్యాయ ఉద్యోగ నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని అన్నారు..

**జర్నలిస్టులరక్ష రక్షణ చట్టాలను తీసుకురావాలి..**
**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్..**

షాద్ నగర్ మీడియా గౌరవ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు కెపి షాద్నగర్ నియోజకవర్గం సీనియర్ జర్నలిస్టు ఖాజా బాషా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ షాద్ నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్ నరేష్,జిల్లా నాయకులు లక్కాకుల రమేష్ కుమార్ నరసింహారెడ్డి డివిజన్ ఉపాధ్యక్షులు సీనయ్య వెంకటయ్య కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు జిల్లా ఉపాధ్యక్షులు బిస సాయిబాబు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నేత శ్రీను నాయక్ గిరిజన సంఘం జిల్లా నేత ఈశ్వర్ నాయక్ నాటుకో ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి నాయకులు గణేష్ మల్లేష్ సత్యం కోటేశ్వరరావు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం యూనియన్ నాయకులు శ్రీలత సుమలత మున్సిపల్ కార్మికుల సంఘం నాయకులు యాదయ్య యాదమ్మ రాజు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రాధిక సరిత లక్ష్మి అనిత ఆర్పి యూనియన్ నాయకులు అనిత సెకండ్ ఏఎన్ఎం నాయకులు అరుణ నవనీత అలివేలు అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు జయమ్మ,నాయకులు సరిత సిఐటియు నాయకులు చంద్రమౌళి కురుమయ్య రాజు, మహమ్మద్ బాబు జిల్లా కార్యదర్శి నరసింహులు గౌడ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేష్ రైతు సంఘం నాయకులు పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరీక్షణలో మహనీయుల విగ్రహాలు

**విగ్రహాల ముసుగు తొలిగేదెప్పుడు?**

**షాద్ నగర్ పట్టణంలో ఐదు నెలలుగా ఆవిష్కరణకు నోచుకోని మహనీయుల విగ్రహాలు**



ప్రజా వినికిడి,(షాద్ నగర్):
కాలం కరిగిపోయే. కవర్లు చిరిగిపోయే.ముసుగు తొలగి వెలుగు చూపేదెప్పుడు. వారి సందేశం జనంలో నింపేదెప్పుడు.ఆ శుభ ఘడియకైమహనీయుల విగ్రహాలు ముసుగు తొలిగేదెప్పుడు.అన్నట్లు ప్రారంబానికి నోచుకోక 5 నెలలుగా ముసుగులో దాగి ఆవిష్కరణకు ఎదురు చూస్తున్నాయి మహనీయుల విగ్రహాలు.షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణ ముందు ఆరుగురి మహనీయుల విగ్రహాలను ప్రారంభోత్సవానికి సిద్ధం చేసి ఐదు నెలలు గడిచిపోయాయి. అయినా నేటికీ ఆ విగ్రహాలు ప్రారంభానికి నోచుకోలేకపోయాయి. ఈ ఐదు నెలల కాలంలో ఆ విగ్రహాలకు కట్టిన ముసుగు కవర్లు పదే పదే చినిగిపోయి స్వతహాగా ఆవిష్కరణ జరిగిపోతున్నాయి. అయినా తమ ప్రారంభోత్సవానికి జాప్యం ఎలా నాయకా అంటూ నిత్యం ఎంపీడీవో కార్యాలయం సముదాయంలోకి వచ్చిపోయే ప్రజా ప్రతినిధులు,అధికారులను ప్రశ్నిస్తున్నట్లు కట్టిన ముసుగులో నుంచి అప్పుడప్పుడు తొంగి చూస్తూ అందరిని మేలుకొలిపే విధంగా విగ్రహాలు దర్శనమిస్తున్న ఎవరు పట్టించుకోకపోవడం నిజంగా విడ్డురమే కదా. అధికారులే స్పందిస్తారో.లేక ప్రజాప్రతినిధులు స్పందిస్తారో..లేక ఆ మహనీయులే తమ ముసుగును తొలగించుకుంటారో వేచి చూద్దాం.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# కంపెనీలు అన్నారు... ఖతం చేస్తున్నారు..!

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" ఆగ్రహం..**

**గత ప్రభుత్వ పెద్దల అండదండలనీ ఆరోపణలు..**

**రైతుల నుంచి అతి తక్కువకు కొనుగోలు..**

**ఉద్యోగాలు కల్పిస్తామని ఆశ పెట్టిన వైనం..**

**23 ఏళ్లు దాటిన కనిపించని పరిశ్రమలు..**

**రూ.106 కోట్ల ప్రోత్సాహక సబ్సిడీ..**

**రూ.12 కోట్ల రుణాలతో కుచ్చుటోపి..**

**142 ఎకరాల భూమి స్వాహా.. రోడ్డున పడ్డ 48 మంది రైతులు..**

**టెక్స్ టైల్ పార్క్ పేరిట భూమాయ..**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను**

**కలుసుకున్న చేగూరు,నర్సప్ప గూడ రైతులు..**

**ప్రభుత్వం కేటాయించిన భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**కంపెనీలు తెస్తామన్నారు. ఉద్యోగాలు ఇస్తామన్నారు.. గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు.. పిల్లలకు భవిష్యత్తు కల్పిస్తామన్నారు.అది నమ్మిన అమాయక రైతుల భూములను ఆనాటి ప్రభుత్వాలు అతి తక్కువ ధరకే భూములు కట్టబెట్టారు..100 కోట్లకు పైగా ప్రభుత్వ సబ్సిడీలను కూడా అందుకున్న ఇక్కడి సొసైటీ సభ్యులు రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం ఏకంగా 142 ఎకరాల భూమికి ఎసరు పెట్టారు.

ఈ వ్యవహారంపై స్థానిక పేద రైతాంగం తమను దారుణంగా మోసం చేశారని మా భూములను అప్పనంగా కాజేసి ఇప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపిస్తూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే విలపల్లి శంకర్ కు బాధితులు వినతిపత్రం సమర్పించారు.

నందిగామ మండలం చేగూరు, నర్సప్పగూడ గ్రామాల మధ్యన చేనేత అభివృద్ధికై "టెక్స్ టైల్ పార్క్" ఏర్పాటు చేస్తామని రెండు దశాబ్దాల క్రితం హడావిడి చేసి ఇప్పుడు సదరు భూములను రియల్ వ్యాపార కేంద్రంగా మార్చిన వైనంపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టెక్స్ టైల్ పార్కు వెనుక కథ ఇది. పూర్తి వివరాల్లోకి వెళితే..

### సేకరించారు ఇలా..

2002 సంవత్సరంలో అప్పటి పూర్వ పాలమూరు జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రస్తుత నందిగామ మండలంలోని చేగూరు,నర్సప్పగూడ ప్రాంతంలో టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుకు సందడి మొదలైంది. ఇక్కడ 142 ఎకరాలలో ఈ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని సంకల్పం. దీనికి అప్పటి కేంద్ర ప్రభుత్వం 106 కోట్ల సబ్సిడీ, 12 కోట్ల రుణాన్ని కూడా ఏర్పాటు చేసింది. ఇక్కడ పరిశ్రమలు నిర్మించేవారు ఓ సొసైటీని ఏర్పాటు చేసుకొని పద్మశాలిల అభివృద్ధి కోసం రైతుల నుండి భూసేకరణ మొదలుపెట్టారు. భూసేకరణ విషయంలో వీరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం తరఫున రైతులకు నోటీసులు ఇచ్చారు.

రైతులకు భూములు ఇవ్వాలని బలవంత పెట్టి ఆనాటి ప్రభుత్వాలు భయపెట్టాయి. రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వారి పిల్లలకు ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి అందుకు శిక్షణ, అనంతరం సర్టిఫికెట్లను కూడా అందజేశారు.తమ పిల్లల బతుకులు బాగుపడతాయి అన్న ఉద్దేశంతో రైతులు తమ భూములను తక్కువ ధరకు అందించారు. ఇప్పుడు కోట్ల విలువ చేసే ఈ భూములు అప్పట్లో 30 నుంచి 80 వేలకు ఎకరం చొప్పున కొనుగోలు చేశారు. కొంతమంది ఇక్కడ షెడ్లు కూడా వేశారు. కట్ చేస్తే..

### చెక్ పెట్టారు ఇలా..

23 ఏళ్లు గడిచిపోయింది.. ఒక్క పరిశ్రమ కూడా ఇక్కడ ఏర్పాటు కాలేదు.. పిల్లల ఉద్యోగ వయసు కూడా దాటిపోయింది.. ఒక్కరికి ఒక ఉద్యోగం కూడా దక్కలేదు. కాలక్రమమేణా ఈ భూముల మీద గత ప్రభుత్వ హయాంలో కొందరు నాయకులు కన్నేశారు.ఈ భూములను గుట్టుచప్పుడు కాకుండా విక్రయించాలని కన్నేసిన కొంతమంది రాష్ట్రస్థాయి అగ్రనాయకులు సభ్యుల నుంచి ఈ భూమిని తమ వశం చేసుకునేందుకు ప్రయత్నాలు చేశారు. క్రమంగా అనుకూల, వ్యతిరేక వర్గాలతో సొసైటీ రెండు భాగాలుగా చీలిపోయింది.దీంతో అసలు గొడవ మొదలైంది.ప్రస్తుతం ఈ భూమి కోసం రెండు వర్గాలు గొడవ పడుతుండడం గమనార్హం.మొత్తానికి ఈ రెండు వర్గాలు కూడా పరిశ్రమల కోసం కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం రంగంలోకి దిగినట్లు స్పష్టమవుతుంది.

### మా పరిస్థితి ఏంటి మహాప్రభో..?

అంటూ ఈ భూమి వ్యవహారంలో రైతులు ప్రశ్నించడం మొదలుపెట్టారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి శిక్షణ కూడా ఇచ్చి 23 ఏళ్లు గడిచిన ఇప్పటిదాకా పరిశ్రమ ఏర్పాటు చేయలేదని, తమ భూములు తమకు ఇచ్చేయాలని రైతులు పట్టుబడుతున్నారు. ఈ క్రమంలో ఆందోళనకు కూడా దిగిన రైతులు బుధవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలుసుకున్నారు. గతంలో జరిగిన వ్యవహారమంతా ఆయన దృష్టికి తీసుకువచ్చి తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ప్రభుత్వాల సాక్షిగా రైతుల భూములను ఇలా రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వాడుకోవడం ఎప్పుడూ చూడలేదని, ఈ భూమిని ప్లాట్లుగా మార్చి విక్రయించేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం సిఫార్సుతో భూములు కొని, ప్రభుత్వం దగ్గర రుణాలు, సబ్సిడీలు పొంది ఇప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం లోకి దిగడం పట్ల రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేని కోరుతున్నారు.

### ఇది అత్యంత దారుణం: ఎమ్మెల్యే శంకర్

అమాయకులైన రైతులకు ఆశలు చూపి తమకు వ్యవసాయ ఆధారమైన భూమిని ఇలా అడ్డగోలుగా దోచుకోవడం సరైన చర్య కాదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.బుధవారం రైతుల నుండి స్థానిక క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం తీసుకున్న ఆయన రైతులతో, మీడియాతో మాట్లాడుతూ,ఈ విషయంలో రైతులకు చాలా పెద్ద అన్యాయం జరిగిందని,భూముల సేకరణ ద్వారా వారి నోటి దగ్గర కూడు లాగేసారని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ కుట్ర వల్లనే ఇది జరిగిందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వ పెద్దల కుటుంబంలోని ఓ నాయకురాలికి సంబంధించిన వ్యక్తి దీనికి బినామీ అంటూ ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి బాధితులకు న్యాయం చేసే ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.దీనిపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. రైతులకు సంబంధించిన వివరాలను సేకరించడానికి ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకుడు పీ. రఘునాయక్ కు ఎమ్మెల్యే శంకర్ బాధ్యతలు అప్పజెప్పారు.

# జర్నలిస్టు రక్షణ చట్టాలను తీసుకురావాలి

**షాద్ నగర్ మెయిన్ స్ట్రీమ్ మీడియా గౌరవ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు కేపి..**

**సమ్మెకు మద్దతు తెలిపిన తెలిపిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్..**

**వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలను కేంద్రం రద్దు సరికాదు..**

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకుల డిమాండ్..**

**షాద్ నగర్ లో సార్వత్రిక సమ్మెను పురస్కరించుకొని భారీ ర్యాలీ..**




**ప్రజా వినికిడి,(షాద్ నగర్):**దేశవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలను కేంద్రం రద్దు చేయడం తగదని షాద్ నగర్ డివిజన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు అన్నారు. జర్నలిస్టుల ఆయా రెండు చట్టాల రద్దును నిరసిస్తూ సార్వత్రిక సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు, మెయిన్ స్ట్రీమ్ మీడియా గౌరవ అధ్యక్షులు ఎండి ఖాజాపాషా (కెపి) సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపారు. బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సార్వత్రిక సమ్మె సభలో ఫెడరేషన్ జర్నలిస్టు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన చట్టం 1955లో కేంద్రం అమల్లోకి తేవడం జరిగిందన్నారు. అలాగే వేతనాలు చెల్లింపునకు సంబంధించిన చట్టం 1958 నుంచి అమలు చేయడం జరిగిందన్నారు. అటువంటి చట్టాలను 70 ఏళ్ల తర్వాత రద్దు చేయడం వల్ల జర్నలిస్టులకు తీవ్రంగా నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. కాబట్టి కేంద్రం రద్దు చేసిన ఈ రెండు చట్టాలను జర్నలిస్ట్ ల పరిస్థితులు దఅష్టి లో ఉంచుకొని తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్టుల పరిస్థితి దయనీయంగా మారిందని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో సంక్షేమం కొరవడిందని, అలాగే ఉద్యోగ భద్రతతో పాటు వేతనాలు చెల్లింపులు, దాడుల నియంత్రణకు సంబంధించి సరైన చట్టాలు లేవని, అందువల్లే మీడియా కమిషన్ ఏర్పాటును తాము ఎప్పటినుంచో స్వాగతిస్తున్నామన్నారు. వీటితో పాటు అటాక్స్ కమిటీలు, ఇతర ప్రభుత్వ కమిటీల్లో కూడా జర్నలిస్టుల సంఘాలకు విధిగా ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర గౌడ్ నరేష్ ఫెడరేషన్ సీనియర్ నాయకులు లక్కాకుల రమేష్ కుమార్ నరసింహారెడ్డి,డివిజన్ ఉపాధ్యక్షులు సీనయ్య,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సార్వత్రిక సమ్మెకు కాంగ్రెస్ నాయకుడు మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం మద్దతు తెలిపారు. అదేవిధంగా షాద్ నగర్ లో పెద్ద ఎత్తున జరిగిన సార్వత్రిక సమ్మె ర్యాలీలో పెద్ద ఎత్తున అనేక కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బిస సాయిబాబు, గిరిజన సంఘం జిల్లా నేత ఈశ్వర్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నేత శ్రీను నాయక్,నాటుకో ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి నాయకులు గణేష్ మల్లేష్ సత్యం కోటేశ్వరరావు మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం యూనియన్ నాయకులు శ్రీలత సుమలత మున్సిపల్ కార్మికుల సంఘం నాయకులు యాదయ్య యాదమ్మ రాజు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రాధిక సరిత లక్ష్మి అనిత యూనియన్ నాయకులు అనిత సెకండ్ ఏఎన్ఎం నాయకురాలు అరుణ,నవనీత,అలివేలు,అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు జయమ్మ నాయకులు సరిత సిఐటియు నాయకులు చంద్రమౌళి కురుమయ్య రాజు,మహమ్మద్ బాబు జిల్లా కార్యదర్శి నరసింహులు గౌడ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శీను నాయక్ డివిజన్ నాయకులు వెంకటేష్ రైతు సంఘం నాయకులు పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీ అభివృద్ధికి నిధులు మంజూరు..

**షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ వెల్లడి..**

**రూ. 1 కోటి 20 లక్షల 30 వేల తో 12 పనులు..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గం లో అభివృద్ధి కార్యక్రమాల కోసం వరసగా నిధులు మంజూరు చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తాజాగా జిల్లా మినరల్ ఫౌండేషన్ ద్వారా రూ.1 కోటి 20 లక్షల 30వేలు మంజూరు చేసినట్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తెలిపారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం గిరిజన ఆదివాసి కోఆర్డినేటర్ పి.రఘు,బాలరాజు గౌడ్,అగునూరు బస్వం,ఇబ్రహీం, అప్పి,లింగారెడ్డిగూడెం అశోక్ లతో కలిసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంజూరైన నిధుల ద్వారా చౌదరిగుడా మండలంలో రెండు, కేశంపేట మండలం లో నాలుగు,ఫరూక్ నగర్ మండలంలో ఒకటి, నందిగామ మండలంలో మూడు చొప్పున పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.చౌదరిగుడా మండలంలో రావిర్యాల పాఠశాలకు రూ. 30 లక్షలతో అదనపు భవనాల నిర్మాణం,జగ్గిరెడ్డి ఘనపూర్ లో రహదారి నిర్మాణం, కేశంపేట మండలంలో రూ. 20 లక్షలతో భవన నిర్మాణం,నిడదవెల్లిలో ఒక్కో రహదారికి ఐదు లక్షల చొప్పున రెండు రహదారులతో పాటు, ఈద్గా మరమ్మతులు,ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలో రూ. 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం, నందిగామ మండలంలో కుమ్మరి కుంట- వీర్లపల్లి మధ్యన సిసి రోడ్డు నిర్మాణం,అంతిరెడ్డి గూడ-అప్పారెడ్డి గుడాల మధ్య మరో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఈ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు మొదలు పెడతామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.ఈ మీడియా సమావేశంలో ఆదివాసి కాంగ్రెస్ గిరిజన కోఆర్డినేటర్ రఘునాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీం, చౌదరిగుడా మండల అధ్యక్షులు రాజు, సీనియర్ నేత అగ్గనూర్ బస్వం, మధురాపూర్ నాయకులు పుల్లారెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్,పట్టణ సీనియర్ నాయకులు మురళీమోహన్ అప్పి తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**కన్నాయిగూడెం పిహెచ్ సి, వైద్యాధికారి డా, అభినవ్,**

**కన్నాయిగూడెం జూలై9 ప్రజావినికిడి:**కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చిట్యాల గ్రామంలో ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ అభినవ్, ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఇంటింటి సర్వే చేసి, రక్త, వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది, 52, మందిని పరీక్షించగా 12, మందికి రక్త పరీక్షలు చేయగా మలేరియా నెగిటివ్ గానే ఉండగ ఇద్దరినీ బీపీతో బాధపడే వారిని మరియు థైరాయిడ్ తో బాధపడే వారిని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి రిఫర్ చేయడం జరిగింది, పాఠశాలను సందర్శించి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పోషకాహార విలువలను గురించి వివరించడం జరిగింది, నీతి అయోగ్ రవీష్, హెల్త్ ఎడ్యుకేటర్ సుజాత ఫార్మసిస్ట్ ఆఫీసర్ శారద, ఎన్సిడి నర్సింగ్ ఆఫీసర్ అజ్మీర, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు,

## చౌలపల్లిలో గొర్రెల మందపై

# కుక్కల దాడి.... రూ.2 లక్షల నష్టం

**బాధిత రైతు ఎలిగపల్లి కృష్ణయ్యను పరామర్శించిన అందే బాబయ్య..**



**ప్రజా వినికిడి,(కేశంపేట):** మండలంలోని చౌలపల్లి గ్రామ శివారులో మంగళవారం అర్థరాత్రి ఘటన చోటుచేసుకుంది. రైతు ఎలిగపల్లి కృష్ణయ్య వ్యవసాయ పొలంలో ఉన్న గొర్రెల మందపై మోసుకువచ్చిన కుక్కల గుంపు అకస్మాత్తుగా దాడి చేయడంతో మొత్తం 21 గొర్రెలు మృతి చెందాయి. ఈ ఘటనలో రైతుకు సుమారుగా రూ. 2 లక్షల మేర ఆర్థిక నష్టం వాటిల్లింది. ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న బీజేపీ షాద్‌నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత రైతు కృష్ణయ్యను పరామర్శించారు. ఆయన వెంట బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్, రోళ్ళ రఘురాములు గౌడ్,పద్మ కృష్ణయ్య, కేశంపేట మండల అధ్యక్షురాలు రోళ్ళ రాధిక గౌడ్, నాయకులు పాండురంగారెడ్డి రెడ్డి, కంచుకోట నర్సింలు ఎస్. నర్సింహులు,రమేష్,ఆవుల శ్రీశైలం,వెంకటేష్,గడిగే లక్ష్మయ్య, ఎస్.సాయి రామ్,పీ.సాయి రామ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బీజేపీ షాద్ నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతూ ఇలాంటి ఘటనల వల్ల రైతులు తీవ్ర నష్టాల్లోకి వెళ్లిపోతున్నారు. ప్రభుత్వం తక్షణమే సహాయాన్ని ప్రకటించి బాధిత రైతుకు న్యాయం చేయాలి" అని డిమాండ్ చేశారు. పశువైద్య శాఖ తక్షణమే స్పందించి గ్రామంలో చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. స్థానికంగా ఉన్న కోళ్లఫారాలే పెంచి పోషిస్తున్నాయని కోళ్లు చనిపోతే బహిరంగ ప్రదేశాల్లో పడేయటం వలన వాటిని తిని జంతువుల పై దాడి చేస్తున్నాయని మనుషులు మీద దాడి మనం పేపర్లలో రోజు చూస్తూనే ఉన్నామని దయచేసి వాటిపై చర్యలు తీసుకోవాలని రైతులను ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని వారు అన్నారు.

## పార్టీలకు అతీతంగా

# బీసీ సేన ముందుకు వెళుతుంది...

**అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప**

**బీసీలు రాజకీయంగా ఎదుగుతేనే సమాజంలో బీసీలు బాగుపడుతారు...జిల్లేడు చౌద్దరిగూడ మండల అధ్యక్షులు ప్యాటజయశ్రీకాంత్**

**బీసీలు అన్ని రంగాలలో ఎదగాలి....అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషం నరేష్..బీసీసేనకు అండగా ఉంటా...గంగన్నగూడ మాజీ సర్పంచ్ శేఖర్ యాదవ్..**

**బీసీలు ప్రశ్నించే స్థాయికి ఎదగాలి... కొందుర్గ్ మహిళ అధ్యక్షురాలు ఈరపురం అనిత శేఖర్..**

**కొందుర్గ్ మండలం బీసీ సేన మండల అధ్యక్షులు ఐలపురం రమేష్ ఆధ్వర్యంలో గంగన్న గూడ గ్రామంలో బీసీ సేన గ్రామ కమిటీ ఏర్పాటు..**

**ప్రజా వినికిడి,(షాద్ నగర్):**
బీసీ సేన నియోజకవర్గం,మండల స్థాయి,గ్రామస్థాయి నాయకులు పాల్గొని నియోజకవర్గంలోని కొందుర్గు మండల బీసీ సేన అధ్యక్షులు ఐలపురం రమేష్ ఆధ్వర్యంలో కొందుర్గు మండలంలోని గంగన్న గూడ గ్రామంలో బీసీ సేన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీసీ సేన నాయకులు, నాయకురాళ్లు మాట్లాడుతూ, పార్టీలకతీతంగా బీసీ సేన ముందుకు వెళుతుందని, బీసీలందరూ సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా ఎదిగితేనే బాగుపడతారని,అన్ని రంగాల్లో బీసీలు ముందుండాలని, బీసీలకు ఎవరికి ఏ కష్టం వచ్చినా తాము ముందుంటామని నూతన కమిటీ ఏర్పాటు సందర్భంగా నియోజకవర్గస్థాయి నాయకులతో పాటు మండల స్థాయి నాయకులు కూడా హామీ ఇచ్చారు.

**ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ**

గంగన్న గూడ గ్రామ కమిటీ అధ్యక్షునిగా నారమోని కృష్ణయ్య యాదవ్, ఉపాధ్యక్షునిగా కుమ్మరి పవన్ కళ్యాణ్,ప్రధాన కార్యదర్శిగా గొల్ల నర్సింలు,




కోశాధికారిగా కుర్వ శ్రీను,కార్యదర్శి గా చాకలి హన్మంతు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. కొందుర్గ్ మండలం గంగనగూడ గ్రామంలో బీసీ సేన గ్రామ కమిటీ విజయవంతం అయిందని ప్రతి గ్రామంలో బీసీ సేన కమిటీలు విజయవంతం అవుతున్నాయని బీ సీ సేనలో చేరడానికి అన్ని గ్రామాలలోని ప్రజలు పార్టీలకతీతంగా తండోప తండోపాలుగా తరలి ముందుకు రావడం చాలా సంతోషకరమని బీసీ సేన ఒక ప్రకటనలో తెలిపింది.

## చించోడ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

# స్కూల్ బ్యాగ్స్ పలకలు వాటర్ బాటిల్ ల పంపిణీ

**పంపిణీ చేసిన జాతీయ మానవ హక్కుల మరియు నేర నియంత్రణ సంస్థ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్**





ప్రజా వినికిడి,(షాద్ నగర్):రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం చించోడ్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు జాతీయ మానవ హక్కుల మరియు నియంత్రణ సంస్థ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్స్, పలకలు , వాటర్ బాటిల్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల మరియు నేర నియంత్రణ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల పరిస్థితుల దృష్ట్యా, మరియు వారి చదువుల కొరకై స్కూల్ బ్యాగులు పలకలు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ తాము సంపాదించిన దాంట్లో కొంతలో కొంతైనా ఇతరులకు సేవ చేయడం వల్ల ఆ భగవంతుడు మనకు ఏదో ఒక రకంగా సాయం అందిస్తాడని, ప్రతి ఒక్కరూ సాయం చేసే గుణాన్ని అలవాటు చేసుకోవాలని, సమాజసేవ భగవంతుని సేవగా భావించాలని అందరిని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ గడ్డమీది శ్రీహరి, పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస్, లీగల్ అడ్వైజర్ ఏ




నర్సింగ్, ప్రోగ్రాం ఆర్గనైజర్ చిర్ర సందీప్, పాఠశాల చైర్మన్ అలివేలు, ఏ,శ్రీధర్, కే,మహేందర్, కే,శివ కుమార్, అఖిల్, పాఠశాల సిబ్బంది మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

## నర్సాపూర్ తహసిల్దార్ శ్రీకాంత్ ని కలిసి

## పెద్దమ్మలవాన్ల కులం సర్టిఫికెట్ల వినతి పత్రం




**ప్రజావినికిడి,(నర్సాపూర్):** శనివారంరోజు తెలంగాణ సంచార చాతుల మహిళ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కోట అనిత ఎల్లమ్మ ఆధ్వర్యంలో నిర్మ ల్ జిల్లా నర్సాపూర్ మండలంలో రాంపూర్ గ్రామంలో పోచమ్మల పెద్దమ్మలవాండ్ల కుల ప్రజలను తీసుకొని నర్సాపూర్ తహసిల్దార్ శ్రీకాంత్ ని కలిసి పెద్దమ్మలవాన్ల కులం సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ఈ సర్టిఫికెట్స్ ను మా పెద్దమ్మల పిల్లల చదువులకు ఉపయోగించడానికి అని చెప్పగా తహసిల్దార్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించి రాంపూర్ లో జీవిస్తున్న పెద్దమ్మల ప్రజలకు కులం సర్టిఫికెట్స్ మంజూరు చేస్తానని కానీ ఒక అఫిడవిట్ అదేవిధంగా ఇద్దరు ప్రభుత్వ అధికారి అధికారుల సంతకాలు ఇవ్వాలని తాసిల్దారు పెద్దమ్మల ప్రజలకు వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా నాయకుడు రావుల మారెన్న రావుల లాలు రావుల పోశెట్టి రావుల గంగాధర్ దేవనమైన చిన్న సాయన్న పాల్గొన్నారు.

# విద్యార్థుల కడుపు నింపడం గురించి ఆలోచించాలి

### విజన్ 2047 గురించి మాట్లాడుతూ..కాలక్షేపతం తగదు

### మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్, **జూలై9 ప్రజావినికిడి:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం పెట్టలేని దుస్థితిలో ఉందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. విద్యార్థుల కడపునింపని సీఎం.. విజన్ 2047 గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మండిపడ్డారు. మధ్యాహ్న భోజనం బిల్లులు 3 నెలలుగా చెల్లించలేదు. మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనం అందించాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వ అలసత్వం వల్ల ఎక్కడా అమలు కావడం లేదు. విద్యార్థులకు ఒకపూట అన్నంపెట్టే పరిస్థితిలో కూడా లేరా? మంత్రి లేని అనాథగా విద్యాశాఖ ఇంకెన్నాళ్లు ఉండాలి? విద్యాశాఖ చూసేందుకు కాంగ్రెస్‌లో సమర్థమైన మంత్రి లేరా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 20 నెలల పాలనలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కూడా అందించలేని దుస్థితికి ఈ ప్రభుత్వం చేరుకున్నది అని విమర్శించారు. మూడు నెలలుగా భోజన బిల్లులు చెల్లించకపోవడం వల్ల, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గొడ్డుకారం, నీళ్ల సాంబారే భావి భారత పౌరులకు భోజనం అయింది. మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనం అందించవలసి ఉన్నప్పటికీ ప్రభుత్వ అలసత్వం వల్ల ఎక్కడా అమలు కావడం లేదు. తనిఖీలు చేయవలసిన అధికారులు చోద్యం చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే దుస్థితి ఉన్నప్పటికీ పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తానని కోతలు కోసే రేవంత్ రెడ్డీ.. కనీసం విద్యార్థులకు ఒకపూట అన్నం పెట్టే పరిస్థితిలో కూడా లేవా? అని ప్రశ్నించారు. ఇంటిగ్రేటెడ్ స్కూలు, స్కిల్ యూనివర్సిటీ- అని మాటలు కోటలు దాటుతాయి కానీ చేతలు మాత్రం గడప కూడా దాటని పరిస్థితి. నీ నిర్లక్ష్యంతో ఒకవైపు గురుకులాల ఖ్యాతిని దిగజార్చావు.. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పోగొడుతున్నావు. విద్యాశాఖ నిర్వహించడానికి కాంగ్రెస్ పార్టీలో సమర్థవంతమైన మంత్రి లేడా అని అన్నారు. ఇంకెన్నాళ్లు మంత్రి లేని అనాధగా విద్యాశాఖ ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ డ్రాప్ అవుట్స్ తగ్గించేందుకు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకానికి తూట్లు-పొడిచి మళ్ళీ విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ ట్రిప్పులు, రాజకీయ కక్ష సాధింపు చర్యలు, పొలిటికల్ డైవర్షన్లు బందు పెట్టి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించండి. విద్యాశాఖపై సమీక్ష చేయండి. మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే విడుదల చేయండి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## గంజాయి విక్రయ దారులను

# అదుపులోకి తీసుకున్న పోలీస్ లు

**కల్లూరు/ జూలై9 ప్రజావినికిడి:**కల్లూరు పోలీసులు గంజాయిస్థావరాలపై మెరుపు దాడులు నిర్వహించి ముగ్గురు గంజాయి వ్యాపారులను అదుపులోకి తీసుకున్నట్లు బుధవారం కల్లూరు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ రఘు వివరాలను తెలిపారు. ఈనెల 8వ తేదీన ఎస్సై హరిత ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా లక్ష్మీపురం రోడ్డులో సొసైటీ బిల్డింగ్ వెనక చెరువు కట్ట వద్ద ముగ్గురు అనుమానాస్పదంగా ఉండగా, పోలీసులు సైరన్ విని వారు ద్విచక్ర వాహనాలపై పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే పోలీసులు చాకచక్యంగా వారిని పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. కల్లూరు మండలానికి చెందిన షేక్ హమీద్, మణుగూరుకు చెందిన షేక్ హబీబ్ పాషా, మీడియం గోవింద్ లు గా గుర్తించారు.

వీరు ఒడిశా రాష్ట్రం నుంచి గంజాయి కొనుగోలు చేసి చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ప్రతి ప్యాకెట్ ను రూ.200-300కి విక్రయిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. వీరు మల్కానగిరి జిల్లా, కేందుగూడ గ్రామంలో సన్నీ వద్ద గంజాయి కొనుగోలు చేసి పెద్ద మొత్తంలో కల్లూరు, మణుగూరులో అమ్ముతున్నారు.




ఇటీవల 10 రోజుల క్రితం 4 కిలోల గంజాయి తెచ్చుకుని హమీద్ రెండు కిలోలు, మిగిలిన ఇద్దరు చెరో కిలో చొప్పున తీసుకున్నారు. హమీద్ వద్ద ఉన్న గంజాయి ని పెనుబల్లి మండలం వి.యం బంజరకు చెందిన గడ్డం ప్రశాంత్,బ్రహ్మతేజ, పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన శివ,రామకృష్ణ,పెనుబల్లి మండలం గంగదేవిపాడు గ్రామానికి చెందిన శ్రీకాంత్ హరి, డియో సాయి నివాసం: బిసి కాలనీ, వి.యం బంజర, కల్లూరు పట్టణం గోపాల కుంటకు చెందిన గుండ్ల శివ,బొడ్డు చందు, బేతి నిఖిల్,సోమలింగారెడ్డి హాస్పిటల్ రోడ్డు కు చెందిన ఆసిఫ్,కల్లూరు అంబెడ్కర్ నగర్ కి చెందిన ఉబ్బన సుభాష్, తల్లాడ కి చెందిన కార్తీక్,హరి, తల్లాడ మండలం ఎన్టీఆర్ నగర్ కి చెందిన విష్ణు,అంజనా పురం కి చెందిన రఘు,పుల్లయ్య బంజర గ్రామానికి చెందిన వంగల మణికంఠ, వెంసూర్ చెందిన చింటూ,గోపి అనే 19 మంది వ్యక్తులు తరచుగా కొనుగోలు చేస్తున్నట్టు సమాచారం తెలిపారు. ఈ దాడిలో మొత్తం 822 గ్రాముల

# సింహాచలంలో ఉత్సాహంగా గిరిప్రదక్షిణ

సింహాచలం, **జూలై9 ప్రజావినికిడి:** సింహాచలం శ్రీవరాహా నృసింహ క్షేత్రంలో గిరి ప్రదక్షిణ అంగరంగవైభంగా సాగింది. ఈ మహోత్సవానికి భక్తులు భారీగా తరలివచ్చారు. బుధవారం ఉదయం 6 గంటల నుంచే వివిధ ప్రాంతాల భక్తులు ఇక్కడికి చేరుకున్నారు. తొలి పావంచా వద్ద అప్పన్న స్వామికి కొబ్బరికాయ కొట్టి 32 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణకు బయలుదేరారు. అధికారికంగా మధ్యాహ్నం 2 గంటలకు దేవస్థానం ఆధ్వర్యంలో తొలి పావంచా నుంచి స్వామి వారి పుష్పరథం గిరి ప్రదక్షిణకు బయలుదేరింది. అంతకుముందుగానే భక్తులు ప్రదక్షిణను ప్రారంభించారు. పిల్లాపాపలతో కలసి అంతా ఉత్సాహంగా కదిలారు. దూరాన్ని లెక్కచేయకుండా సాగడం విశేషం. గిరి ప్రదక్షిణలో పాల్గొంటున్న భక్తుల సంఖ్యను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా అధికారులు లెక్కిస్తున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు 10,700 మంది భక్తులు ఈ గిరి ప్రదక్షిణలో పాల్గొన్నట్లు- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. పౌర్ణమి కావడంతో గిరి ప్రదక్షిణచేపట్టినట్లు తెలుస్తోంది. దీనిని నిరంతరంగా అంటే పక్షం రోజులకోఆరు నిర్వహించాలని భక్తులు కోరుతున్నారు.

-------------

# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ



తిరుపతి, **జూలై9 ప్రజావినికిడి:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. బుధవారం స్వామివారి దర్శనం కోసం ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ క్రమంలో శ్రీవారి సర్వదర్శనం కోసం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని 21 కంపార్టుమెంట్లలో భక్తులు వేచివున్నారు. దీంతో స్వామివారి సర్వదర్శనానికి భక్తులకు 12 గంటల సమయం పడుతోందని ఆలయ అధికారులు తెలిపారు. ఇక, మంగళవారం 78,320 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిలో 24,950 మంది భక్తులు శ్రీవారికి తలనీలాలు సమర్పించుకున్నారు. నిన్న శ్రీవారి హుండీ ఆదాయం విలువ రూ.4.66 కోట్లు-గా టిటిడి తెలిపింది.

---------


# బాధ్యతలు చేపట్టిన బిజెపి అధ్యక్షుడు మాధవ్

### లెనిన్ సెంటర్‌ను విశ్వనాథ సెంటర్‌గా మార్చాలని డిమాండ్

విజయవాడ, **జూలై9 ప్రజావినికిడి:** భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ముందుగా తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి భాజపా కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. లెనిన్‌సెంటర్‌లో విశ్వనాథ సత్యనారాయణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లెనిన్‌సెంటర్ పేరు మార్చి విశ్వనాథ సత్యనారాయణ పేరు పెట్టాలని ఈ సందర్భంగా మాధవ్ డిమాండ్ చేశారు. భారత దేశానికి ఎలాంటి సంబంధం లేనప్పుడు లెనిన్ పేరు పెట్టాల్సిన అవసరమేంటని ప్రశ్నించారు. ఇటీవలే మాధవ్ బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. దగ్గుబాటి పురంధేశ్వరి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మాధవ్‌కు పార్టీ సీనియర్ నేతలు దగ్గుబాటి పురందేశ్వరి, సోము వీర్రాజు, సత్యకుమార్, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

# నటులు శ్రీకాంత్, కృష్ణలకు బెయిల్

### షరతలుతో కూడిన బెయిల్ ఇచ్చిన హైకోర్టు



చెన్నై, **జూలై9 ప్రజావినికిడి:** డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్ట్ షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. చిత్ర పరిశ్రమలో కలకలం రేపిన డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్ట్ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. డ్రగ్స్ సేవించిన ఆరోపణలతో గత జూన్‌లో శ్రీకాంత్, కృష్ణను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిద్దరి వ్యక్తిగత బెయిల్ పిటిషన్లపై బుధవారం మద్రాస్ హైకోర్టులో విచారణ జరిగింది. మరోవైపు, ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగుతోంది. జూన్ 23వ తేదీన శ్రీకాంత్‌ను చెన్నై నగరంలోని డ్రగ్ నెట్‌వర్క్‌లో పాలుపంచుకున్నారనే ఆరోపణలతో నంగనల్లూరు పోలీసులు అరెస్ట్ చేశారు. వారం రోజుల తర్వాత కృష్ణ, ఆయన సహచరుడిని కూడా అదే కేసులో బ్యాంక్ లావాదేవీలు, సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా పోలీసులు అరెస్ట్ చేశారు. మద్రాసు హై కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో నటు-లు శ్రీకాంత్, కృష్ణ విడదల అయ్యారు.

# సిగాచీ ఘటనలో ఆచూకీ లేని 8మంది

### వారు మరణించినట్లుగా ప్రకటించిన అధికారులు

### కాలి బూడిదై ఉంటారని వెల్లడి..కుటుంబాలకు సమాచారం

హైదరాబాద్, **జూలై9 ప్రజావినికిడి:** సిగాచీ పరిశ్రమ ప్రమాదం విషయంలో ఆచూకీ లేని 8మంది కార్మికులు కూడా మృతి చెందినట్లు అని అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనలో 8 మంది ఆచూకీ లభించడం కష్టమేనని నిర్ణయానికి వచ్చారు. రాహుల్, శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్‌లు పూర్తిగా కాలి బూడిదైపోయి ఉంటారని భావిస్తున్నారు. ఆచూకీ లభించని ఆ 8 మంది చనిపోయినట్లుగా అధికారులు ప్రకటించారు. అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలు చేసుకోవాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఆచూకీ తెలిస్తే సమాచారమిస్తామని బాధిత కుటుంబాలకు తెలిపారు. డీఎన్‌ఏ గుర్తింపు పక్రియ కొనసాగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఇదివరకు 44 మృతదేహాలు గుర్తించిన విషయం తెలిసిందే.ప్రమాదం జరిగిన రోజు గల్లంతైన 8 మంది కార్మికులు ఇంకా కనిపించకపోవడంతో, ఇక వారి ఆచూకీ లభించడం అసాధ్యమే అని అధికారులు తేల్చేశారు. ఇప్పటివరకు 100కి పైగా శాంపిల్స్‌ను సేకరించి డిఎన్‌ఏ పరీక్షలు నిర్వహించినా ఒకటికీ కూడా తగిన పోలిక లభించలేదు. ఈ నేపథ్యంలో, బాధిత కార్మికుల కుటుంబ సభ్యులను పరిశ్రమ వద్ద నుంచి ఇళ్లకు వెళ్లిపోవాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మూడునెలల తర్వాత తిరిగి రావాలని సూచించారు. అప్పటివరకు రాష్ట్ర, కేంద్ర హోంశాఖలతో సంప్రదింపులు కొనసాగిస్తామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు తిరిగి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటనలో బాధిత కుటు-ంబాలకు న్యాయం జరగాలని తమవారిని కోల్పోయిన ప్రజలు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# వ్యవసాయంపై కృత్రిమ మేథ ప్రభావం

### స్మార్ట్ వ్యవసాయం వైపు పరుగులు -సాగులో కొత్త శకానికి ఆవిష్కరణల నాంది

న్యూఢిల్లీ,, **జూలై9 ప్రజావినికిడి:**




ప్రపంచవ్యాప్తంగా నేడు ప్రతి రంగాన్నీ కృత్రిమ మేధ ప్రభావితం చేస్తోంది. వ్యవసాయ రంగంలోనూ ఈ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. రాబోయే రోజుల్లో సాగు స్వరూపాన్ని ఏఐ పూర్తిగా మార్చివేసేలా ఆవిష్కరణలు జరుగుతున్నాయి. అనేక దేశాలు యాంత్రీకరణను దాటుకుని స్మార్ట్ వ్యవసాయం వైపు పరుగులు తీస్తున్నాయి. ఇండియాలోనూ అటు వైపు అడుగులు పడుతున్నాయి. కృత్రిమ మేధ, డేటా ఆధారిత పరిష్కారాలు సాగులో కొత్త శకానికి నాంది పలుకుతున్నాయి. 1960ల్లో

వచ్చిన హరిత విప్లవంతో దేశీయంగా ఆహారోత్పత్తి గణనీయంగా పెరిగింది. అదే సమయంలో నీటికొరత, విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం వంటి సవాళ్లను సాగురంగం ఎదుర్కొం టోంది. వీటికితోడు పంటలపై వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి, భవిష్యత్ తరాలకు ఆహారభద్రతను అందించడానికి కృత్రిమ మేధ, బిగ్‌డేటా అనలిటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతలు ఉపయోగపడతాయి.వ్యవసాయంలో స్థిరత్వం సాధించటానికి ఏఐ ముఖ్య సహాయకారిగా మారుతోంది. డ్రోన్లు, సెన్సర్లు తదితరాల ద్వారా రైతులు నేల ఆరోగ్యం, వాతావరణ పరిస్థితులు, పంట పెరుగుదల, తెగుళ్ల గురించి తెలుసుకోవచ్చు. ఈ సాంకేతికతలు వనరులను సమర్థంగా వినియోగించుకోవడానికి, నీటిపారుదల, పంటల రక్షణకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి తోడ్పడతాయి. ఏఐ ఆధారిత ముందస్తు విశ్లేషణల సాయంతో మార్కెట్ పోకడలను తెలుసుకొని, నష్టాలను తగ్గించుకోవచ్చు. నేల స్వభావం, పంట రకాలు, పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను ఏఐ సాంకేతికత సూచిస్తుంది. వాటిద్వారా పర్యావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంతోపాటు- పంటల ఉత్పాదకతను పెంచుకోవచ్చు. ఏఐ ఆధారిత చాట్‌బాట్‌లు, మొబైల్ యాప్‌లతో ఉత్తమ వ్యవసాయ విధానాలను అన్నదాతలకు తెలియజెప్పవచ్చు. సహజవనరుల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో ఏఐ, డేటా అనలిటిక్స్ కీలకపాత్ర పోషిస్తాయి. ఉపగ్రహ చిత్రాలు, భౌగోళిక సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా అటవీ నిర్మూలన, నేల క్షీణత, నీటి కాలుష్యాన్ని పర్యవేక్షించ వచ్చు. పర్యావరణ వ్యవస్థలను, జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ఇవి తోడ్పడతాయి.ప్రపంచ జనాభా 2050 నాటికి వెయ్యి కోట్లకు చేరుతుందని అంచనా. పెరిగే జనాభాకు అనుగుణంగా పంట దిగుబడులను సాధించాలి. ఆహార కొరతను అధిగమించడానికి ఉత్పాదకతను పెంచడమే పరిష్కారం. ఈ విషయంలో ప్రపంచంలోని చాలా దేశాలు అనేక సవాళ్లు ఎదుర్కొంటు-న్నాయి. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం వల్ల విత్తనాలు విత్తడానికి సరైన సమయాన్ని నిర్ణయించడం రైతులకు సవాలుగా మారింది. కృత్రిమ మేధ సహాయంతో కర్షకులు వాతావరణ పరిస్థితులను విశ్లేషించవచ్చు.?మన దేశంలో వ్యవసాయంలో ఏఐ, డేటా ఆధారిత అనువర్తనాలను విస్తృతంగా ఉపయోగించడానికి ప్రభుత్వ ఏజెన్సీలు, పరిశోధనా సంస్థలు, వ్యవసాయ సంఘాల సమష్టి కృషి అవసరం. ఇండియాలో ఎక్కువమంది చిన్న, సన్నకారు రైతులే. తమకున్న చిన్న కమతాల్లో ఆధునిక పరికరాలను వినియోగించడం వారికి సమస్యగా మారింది. భవిష్యత్తులో సాగు మొత్తం ఏఐ కేంద్రంగానే జరిగే అవకాశం ఉంది. దానికి అనుగుణంగా వ్యవస్థలను సమాయత్తం చేయడం ప్రభుత్వాల కర్తవ్యం.ఇంకా 50 శాతం పైగా ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అందువల్ల ఈ రంగంలో ఎంతగా ప్రోత్సాహం దక్కితే అంతగా పురోగతి లభిస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతంగా ఉంటుంది.

# రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మె బాట

### పలు జిల్లాల్లో ర్యాలీలు, మానవహారాల నిర్మాణం -కేంద్రం తీరుపై కార్మిక సంఘాల మండిపాటు

విజయవాడ, **జూలై9 ప్రజావినికిడి:** కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మె బాట పట్టాయి. లేబర్ కోడ్స్ చట్టాలను చీకట్లో తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వానికి కార్మికుల జీవితం విలువ లేనిది అని అన్నారు. కనీస వేతన చట్టం చేయని ఈ ప్రభుత్వం ప్రస్తుతం ఎనిమిది గంటల పని సమయాన్ని 12 గంటలుగా పెంచేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని నాయకులు విమర్శించారు. విజయవాడలో కార్మిక సంఘాల భారీ ప్రదర్శన.. సమ్మెను ఉద్దేశించి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏ.వి నాగేశ్వరరావు మాట్లాడారు. మోడీ సర్కార్ తీరును దుయ్యబట్టారు.కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మానవహారంలో 'మోడీ సారు' కార్మిక చట్టాలు రద్దు చేయాలని వినూత్న కళారూపం ప్రదర్శించారు. అయితే పోలీసులు మోడీ మాస్కును చించే ప్రయత్నం చేయగా, కార్మిక నాయకులు ఆ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. కార్మిక హక్కుల పై ప్రభుత్వాల దాడికి నిరసనగా కోట్ల మంది కార్మికులు దేశ వ్యాప్తంగా సమ్మెకు దిగారు. తాడేపల్లిలోసిపిఎం సినియర్ నాయకులు పి మధు పాల్గొన్నారు. కేంద్ర తీరును ఆయన ఎండగట్టారు. లేబర్ కోడ్ రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్త




సార్వత్రిక సమ్మె అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో కొనసాగింది. జాతీయ సమ్మె సందర్భంగా ప్రకాశం జిల్లా ఒంగోలులో జరిగిన భారీ ప్రదర్శన జరిగింద. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల పారిశ్రామిక ప్రాంతంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా భారీ ర్యాలీ తీసారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా సిపిఎం కార్యదర్శి గోవిందరావు మాట్లాడుతూకేంద్రం తీరును దుయ్యబట్టారు. కార్మికులకు అన్యాయం చేస్తున్న చట్టాలను రద్దుచేయాలన్నారు. కార్మిక, ప్రజా సంఘాలు ఐక్య వేదిక ఆధ్వర్యంలో సమ్మె సందర్భంగా విజయనగరంలో భారీ ర్యాలీ నిర్వహించి కదం తొక్కారు. బుధవారం స్థానిక కోట జంక్షన్ నుంచి మూడు లాంతర్లు, ఎంజీ రోడ్డు, గంటస్తంభం మీదుగా కన్యకాపరమేశ్వరి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. దేశవాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం అనంతపురం జిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్లో అంగన్వాడీ ఆశ తదితర కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో ఏర్పాటు- చేసిన మానవహారం నిర్వహించారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట కచేరి సెంటర్లో మానవహారం, ర్యాలీ నిర్వహిహించిన ట్రేడ్ యూనియన్ నాయకులు కేంద్రం తీరును దుయ్యబట్టారు. చిత్తూరు సమ్మెలో ఆంధప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులుకూడా పాల్గొన్నారు. కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవాలన్నారు.

# పోలవరం నిర్వాసితుల పునరావాసం

### త్వరితగతిన అవసరమైన చర్యలు తీసుకోవాలి -పునరావాసంపై అధికారులతో స్టీ కమిషన్ చైర్మన్ సమీక్ష

విజయవాడ,, **జూలై9 ప్రజావినికిడి:**

పోలవరం నిర్వాసితుల పునరావాసానికి సంబంధించి త్వరితగతిన అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు తెలిపారు పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ అధికారులతో చైర్మన్ విజయవాడ తన కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలతో పాటు ఐటిడిఎ పరిధిలోని గిరిజనులకు అందుతున్న పునరావాస వివరాలు, పునరావాసం, ఉద్యోగ ఉపాధి కల్పన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ పరిధిలో తాను క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు తన దృష్టికి వచ్చిన అనేక సమస్యలను అధికారులకు తెలిపి, ఆయా సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం 373 గ్రామాలకు పునరావాసం అందించే దిశగా చర్యలు చేపట్టామని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. మొత్తం 76 కాలనీల పునరావాస పనులు మంజూరు కాగా, 26 కాలనీలు పూర్తయ్యాయన్నారు. ఆయా



కాలనీల్లో తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం తదితర మౌలిక సదుపాయాలు ఏ మేరకు అందుతున్నాయనే వివరాలు తెలుసుకుని, పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉపాధి కల్పనకు సంబంధించి కంప్యూటర్ శిక్షణ, మెకానికల్ వర్క్స తో పాటు- కుట్టు- పనిలో శిక్షణ ఆందిస్తున్నామని, 5,223 మందికి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కూడా అందిస్తున్నామన్నారు. భూములు కోల్పోయిన గిరిజనులకు ప్రత్యామ్నాయంగా భూములు అందజేయడం జరిగిందని, 18,320 మందికి గాను 9,249 మందికి పూర్తి నష్ట పరిహారం అంజేశామని తెలిపారు. ప్రత్యామ్నాయంగా ఏర్పాటు- చేసిన కాలనీలకు రోడ్లు, రవాణా సౌకర్యాల కల్పనపై కమిషన్ చైర్మన్ ఆరా తీశారు. ఏజన్సీ ప్రాంతాల ప్రజలు ప్రత్యేక జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలుంటాయని, పునరావాస కల్పనలో అందుకు అనుగుణంగానే సహజ జీవన శైలికి అద్దం పట్టేలా పునరావాస చర్యలు తీసుకోవాల్సి వుంటు-ందని కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు అధికారులకు తెలిపారు. పునరావాసానికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారంతో నిర్వాసితులకు భవిష్యత్ లో ఎటు-వంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు ఆదేశించారు. ఈ సమావేశంలో సెక్రెటరీ కమిషన్ కార్యదర్శి, డిప్యూటీ- డైరెక్టర్ , ఆర్ అండ్ ఆర్ పర్యవేక్షకులు, సీనియర్ సహాయకులు పాల్గొన్నారు.

# సినీ నేపథ్యం ఉన్నంత మాత్రాన విజయాలు రావు : మనోజ్




చిత్ర పరిశ్రమలో వారసత్వం, నెపోటిజంపై ఎప్పటినుంచో జరుగుతున్న చర్చపై నటుడు మంచు మనోజ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినీ నేపథ్యం ఉన్నంత మాత్రాన విజయాలు వాటంతట అవే రావని, పరిశ్రమలో నిలదొక్కుకోవాలంటే ప్రతి ఒక్కరూ కష్టపడాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. యంగ్ హీరో సుహాస్ నటించిన 'ఓ భామ అయ్యో రామ' చిత్ర ప్రీ-రిలీజ్ వేడుకకు హాజరైన మనోజ్ ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పరిశ్రమలో వారసత్వ నటులకే అవకాశాలు దక్కుతాయనేది ఒక అపవాదు మాత్రమే. సినిమా నేపథ్యం అనేది కేవలం పరిశ్రమలోకి రావడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. ఇక్కడ నిలబడాలంటే ప్రతిభను నిరూపించుకోవాలి, ప్రేక్షకుల ఆదరణ పొందాలి. అప్పుడే ఎవరైనా రాణించగలరు" అని అన్నారు. పెద్ద బడ్జెట్ చిత్రాలు, మల్టీస్టారర్ సినిమాలు విజయాన్ని నిర్ణయించలేవని ఆయన అభిప్రాయపడ్డారు.నటుడు సుహాస్ ప్రయాణాన్ని మనోజ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. "యూట్యూబ్ నుంచి కెరీర్ మొదలుపెట్టి, కమెడియన్‌గా గుర్తింపు తెచ్చుకుని ఇప్పుడు హీరో స్థాయికి ఎదగడం సుహాస్ కష్టానికి నిదర్శనం. అతని ప్రయాణం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం. తమిళ నటుడు విజయ్ సేతుపతిలా ఒకవైపు హీరోగా, మరోవైపు క్యారెక్టర్ ఆర్టిస్టుగా రాణించడం అభినందనీయం" అని కొనియాడారు.కాగా, సుహాస్, మాళవిక మనోజ్ జంటగా నటించిన 'ఓ భామ అయ్యో రామ' చిత్రం రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కింది. ఈ సినిమా జులై 11న థియేటర్లలో విడుదల కానుంది.

# మళ్లీ కలిసిన హిట్ కాంబో..

## ఆసక్తి రేపుతున్న సిద్ధూ కొత్త సినిమా

'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాలు అందుకున్న నటుడు సిద్ధూ జొన్నలగడ్డ, నిర్మాత నాగవంశీ మరోసారి చేతులు కలిపారు. ఈ విజయవంతమైన కాంబినేషన్‌లో రాబోతున్న మూడో చిత్రానికి 'బ్యాడాస్' (%దీూణాూూ%) అనే ఆసక్తికర టైటిల్‌ను ఖరారు చేశారు. తాజాగా చిత్రబృందం ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేసి ప్రేక్షకుల్లో అంచనాలను పెంచింది.విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సిద్ధూ జొన్నలగడ్డ సిగరెట్ తాగుతూ చాలా రా లుక్‌లో కనిపించి ఆకట్టుకుంటున్నారు. సినిమా టైటిల్‌కు తగ్గట్టుగానే ఆయన లుక్ ఉంది. ఇక ఈ చిత్రానికి 'మధ్య వేలు పురుషుడిలా ఉంటే' (%×ట ఎఱంఎశ్రీవ టఱఅస్త్రవతీ ఖ్మం ఖ ఝఱఅ%) అనే క్యాప్షన్‌ను జోడించడం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. టిల్లు సిరీస్‌లో కామెడీతో అలరించిన సిద్ధూ, ఈసారి పూర్తి భిన్నమైన పాత్రలో కనిపించనున్నారని ఫస్ట్ లుక్ స్పష్టం చేస్తోంది.సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'క్షణం', 'కృష్ణ అండ్ హిస్ లీలా' వంటి విభిన్న చిత్రాలతో దర్శకుడిగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రవికాంత్ పేరేపు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. హిలేరియస్ ఎంటర్‌టైనర్ల తర్వాత సిద్ధూ, విమర్శకుల ప్రశంసలు పొందిన దర్శకుడితో పనిచేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.




# సెక్రటరీ చేతిలో మోసపోయిన ఆలియా



ప్రముఖ బాలీవుడ్ నటి మాజీ సెక్రటరీ వేదికా శెట్టిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ బిల్లులను తయారు చేసినందుకు ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మే 2022 నుంచి ఆగస్ట్ 2024 మధ్య వేదికా శెట్టి రూ.76 లక్షలు విలువ గల నకిలీ బిల్స్ ను తయారు చేసి, ఆ బిల్స్ పై ఆలియా భట్ సంతకాలు తీసుకుని వాటిని తన క్లోజ్ ఫ్రెండ్స్ అకౌంట్స్ లోకి ట్రాన్స్‌ఫర్ చేశారు వేదికా శెట్టి. ఈ రేండేళ్లలో వేదికా శెట్టి అక్షరాలా రూ.76 లక్షలను దుర్వినియోగం చేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. అయితే ఈ విషయంపై ఆలియా భట్ టీమ్ ఈ ఏడాది మొదట్లో కేసు నమోదు చేయగా, కేసు ఫిర్యాదైన తర్వాత నుంచి గత కొన్ని నెలలుగా ఆమె పరారీలో ఉన్నారు. మొత్తానికి పోలీసులు 5 నెలల పాటూ వెతికి వేదికా శెట్టిని బెంగుళూరులో అరెస్ట్ చేసి స్థానిక కోర్టులో హాజరు పరిచారు. కోర్టులో హాజరుపరిచాక అటు పిమ్మట వేదికా శెట్టి పోలీసులు జులై 10 వరకు కస్టడీకి తరలించారు. ప్రస్తుతం ఈ విషయంలో దర్యాప్తు కొనసాగుతంది. వేదికతో పాటూ ఈ కేసులో ఇన్వాల్వ్ అయిన ఇతర వ్యక్తులపై కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే వేదికా శెట్టి చేసిన మోసం బయటికొచ్చాక ఆలియా తల్లి సోనీ రజ్దాన్ పోలీసులకు కంప్లైంట్ చేశారు. ఆలియా భట్ కెరీర్ విషయానికొస్తే ప్రస్తుతం ఆమె ఆల్ఫా మూవీ షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా డిసెంబర్ 25, 2025న క్రిస్మస్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాలో ఆలియాతో పాటూ శార్వరి వాఘ్ కూడా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఇది కాకుండా లవ్ వార్ మూవీలో కూడా ఆలియా నటిస్తున్నారు. వీటితో పాటూ మరికొన్ని సినిమాల కోసం కథలు వింటూ ఆలియా బిజీగా ఉన్నారు.

# సమంత-రాజ్ ఫొటోల దుమారం..

"ఏ మతమైనా చెప్పేది ఒక్కటే.. మన పనులతో ఇతరులను గాయపరచవద్దు. ఇదే జీవితంలో పాటించాల్సిన గొప్ప నియమం" ఇదీ బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు అర్ధాంగి శ్యామాలి తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పంచుకున్న తాత్విక సందేశం. నటి సమంత తన భర్త రాజ్‌తో కలిసి ఉన్న వెకేషన్ ఫొటోలను షేర్ చేసిన కొద్దిసేపటికే శ్యామాలి ఈ పోస్ట్ పెట్టడం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.కొంతకాలంగా సమంత, దర్శకుడు రాజ్ నిడిమోరు డేటింగ్‌లో ఉన్నారంటూ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరుస్తూ, మంగళవారం సాయంత్రం రాజ్‌తో కలిసి దిగిన ఫొటోలను సమంత తన సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ ఫొటోలు వైరల్ అయిన కాసేపటికే శ్యామాలి నుంచి ఈ తాత్విక స్పందన రావడంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. భర్త ఫొటోల వల్లే ఆమె ఆవేదన చెంది, పరోక్షంగా ఈ సందేశాన్ని పంచుకుని ఉండొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.శ్యామాలి ఇలాంటి పోస్టులు పెట్టడం ఇదే మొదటిసారి కాదు. సమంత-రాజ్‌పై వార్తలు మొదలైనప్పటి నుంచి ఆమె సోషల్ మీడియా పోస్టులపై నెటిజన్లు ఆసక్తి చూపుతున్నారు. గతంలో "నమ్మకాన్ని ఒక్కసారి కోల్పోతే ఎంత ఖర్చు పెట్టినా తిరిగి పొందలేం" అని, "కాలం అన్నింటినీ బయటపెడుతుంది.. కర్మ సమాధానం చెబుతుంది" అని ఆమె పెట్టిన పోస్టులు కూడా అప్పట్లో వైరల్ అయ్యాయి.



# అదే నేను చేసిన పొరపాటు: హీరో సాగర్



బుల్లితెరపై విపరీతమైన క్రేజ్ ను సంపాదించుకున్న చాలామంది, ఆ తరువాత వెండితెర దిశగా అడుగులు వేశారు. ఇప్పటికీ ఈ పద్ధతి కొనసాగుతూనే ఉంది. అయితే అలా సీరియల్స్ వైపు నుంచి సినిమాల దిశగా వెళ్లినవారు అక్కడ ఎక్కువ కాలం పాటు పోరాడలేక వెనుదిరిగినవారే ఎక్కువ. కానీ హీరో సాగర్ విషయానికి వస్తే, పట్టువదలని విక్రమార్కుడి మాదిరిగా ఆయన తన ప్రయత్నాలను కొనసాగిస్తూనే ఉన్నాడు. అందువల్లనే ఆయన నుంచి 'ది 100' అనే మూవీ రాబోతోంది. ఈ నెల 11వ తేదీన థియేటర్లలో ఈ సినిమా దిగబోతోంది. బుల్లితెరపై పోలీస్ పాత్రలకి పెట్టింది పేరుగా సాగర్ కనిపిస్తాడు. వెండితెరపై కూడా అదే జోరును కొనసాగించడానికి ఆయన చేసిన ప్రయత్నంగా 'ది 100' కనిపిస్తుంది. రమేశ్ కరుటూరి -వెంకీ పూశడపు నిర్మాతలుగా వ్యవహరించిన ఈ సినిమాతో, రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ఈ సినిమాలో సాగర్ ఒక సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ గా కనిపించనున్నాడు. ఆవేశం .. ఆదర్శం పుష్కలంగా కనిపించే పాత్ర ఇది. వినోదం .. సందేశం కలగలిసిన కంటెంట్ ఇది.

ఈ సినిమా ప్రమోషన్స్ లో సాగర్ మాట్లాడుతూ .. " నేను ఇక వెండితెరపైనే కనిపించాలని నిర్ణయించుకున్నప్పుడు, నాకు 'మిస్టర్ పెర్ఫెక్ట్'లో ఒక ముఖ్యమైన పాత్రను చేసే ఛాన్స్ వచ్చింది. ప్రభాస్ తరువాత స్థానంలో నా పాత్రకి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. కానీ అందులో వాస్తవం లేదని షూటింగు సమయంలోనే నాకు అర్థమైంది. దర్శకుడిని అడిగితే సరైన సమాధానం రాలేదు. దాంతో నేను మధ్యలోనే మానేశాను. అయినా ఆ పాత్రను వాళ్లు అలాగే ఉంచారు. ఆ సినిమాలో ఆ పాత్ర చేయకుండా ఉండవలసిందని నాకు ఇప్పటికీ అనిపిస్తూ ఉంటుంది" అని చెప్పాడు.



# సీనియర్ స్టార్స్ జోడీగా 'అభిరామి' హవా!

తెలుగులో సీనియర్ హీరోలతో ఒక సినిమా చేయాలంటే ముందుగా హీరోయిన్ గురించిన ఆలోచన చేయడమనేది చాలా రోజులుగా జరుగుతూ వస్తోంది. ఈ విషయంలో నిన్నమొన్నటి వరకూ శ్రియా .. కాజల్ .. తమన్నా కొంతవరకూ బెంగ లేకుండా చేశారు. అప్పుడప్పుడూ రమ్యకృష్ణ .. స్నేహ ఆదుకున్నారు. అయితే ఈ మధ్య కాలంలో కొత్తదనం కోసం గట్టి గాలింపే మొదలైంది. ఫలితంగా 'అభిరామి' తెరపైకి వచ్చింది. అభిరామి మలయాళ .. తమిళ .. కన్నడ సినిమాలలో కథానాయికగా నటించింది. తెలుగులోను థాంక్యూ సుబ్బారావు .. చార్మినార్ .. చెప్పవే చిరుగాలి వంటి సినిమాలలో కథానాయికగా ఇక్కడి ప్రేక్షకులను అలరించింది. ఆ తరువాత 2018లో వచ్చిన 'అమర్ అక్బర్ ఆంటోని' సినిమాలోనే కేరక్టర్ ఆర్టిస్ట్ గా మెరిసింది. ఆ తరువాత 'సరిపోదా శనివారం' సినిమాలో చేసిన నాని తల్లి పాత్రలో ఆమె ఇక్కడి ఆడియన్స్ కి మరింత కనెక్ట్ అయింది.ఇక ఇటీవల వచ్చిన 'థగ్ లైఫ్' సినిమాలో ఆమె కమల్ సరసన నటించింది. ఈ పాత్ర కూడా ఆమెకి మంచి పేరును తెచ్చిపెట్టింది. వయసుతో పాటు గ్లామర్ పెరుగుతున్న కథానాయికల జాబితాలో త్రిష తరువాత అభిరామి కూడా ఉందని అంతా గ్రహించారు. అభిరామి అంటే అందం .. అందం అంటే అభిరామి అంటూ ప్రేక్షకుల నుంచి ప్రశంసలు కొట్టేసింది. అభిరామి ఆకర్షణీయమైన రూపమే ఇప్పుడు ఆమెకి యంగ్ హీరోల మదర్ గా .. సీనియర్ హీరోల సరసన అవకాశాలు తెచ్చిపెడుతున్నాయి. త్వరలో టాలీవుడ్ సీనియర్ హీరోల సరసన అభిరామి కనిపించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613